## పవిత్ర తుంగభద్రనది తీరంలో.. ఈ ఆలయం చేపట్టడం తమ అదృష్టం

**– రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**





**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** పవిత్ర తుంగభద్రనది తీరంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, ఆయన సతీమణి టీజీ రాజ్యలక్ష్మిలు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పవిత్ర తుంగభద్ర నది తీరంలో ఈ ఆలయం నిర్మాణం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి ఎంతో మంది సహకరించారని తెలిపారు. ఈప్రాంతం ఎంతో పవిత్రమైందని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సుదర్శన పీఠం ఏర్పాటు చేస్తున్నప్పుడు గరుడ పక్షి పలుమార్లు ప్రదర్శన చేసిందన్నారు. గతంలో కూడ పక్కనే ఉన్నటువంటి హరిహర క్షేత్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడ ప్రారంభం రోజున అలాగే చివరి రోజున గరుడ పక్షిరావడం ప్రదక్షణలు చేసి వెళ్లడం అనవాయితీగా వస్తుందన్నారు. అటువంటి ప్రాంతంలో శ్రీసీతారాముల ఆలయం కూడ నిర్మించాలని తలచామని అందుకు అనుగుణంగా నిర్మించామని టీజీ తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి భద్రాచలంలో ఉన్న ఏకశిల సీతారాముల విగ్రహం ఎలా ఉంటుందో అలాంటి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కర్నూలు నగర ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడ శ్రీసీతారాముల వారిని దర్శించుకొని దేవుని అనుగ్రహానికి పాత్రులు కావాలని టీజీ కోరారు. ఆలయ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కుష్మాండ బలి ప్రధానం, మహా మంగళహారతి, కలిశ ఉద్వాసన, వేద ఆశీర్వచనం అనంతరం తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈకార్యక్రమంలో టీజీ శివరాజ్, కుసుపాటి శ్యాంసుందర్, విఠల్‌శెట్టి, డివి రమణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పై పాలెం గ్రామంలో ముందే హెచ్చరించిన వార్త..

**: నాటి వార్త నేటి నిజం.. పైపాలెంలో వరిగడ్డికి విద్యుత్ తీగలు తాకి చెలరేగిన మంటలు..**



**మిడుతూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండలంలోని పై పాలెం గ్రామంలో శనివారం సాయంత్రం వరిగడ్డితో వెళుతున్న ట్రాక్టర్కు విద్యుత్ తీగలు తాకి మంటలు చెలరేగాయి. పై పాలెం గ్రామంలో విద్యుత్ తీగలు కిందకు వేలాడి ప్రమాద కరంగా మారాయని వెంటనే సమస్య పరిష్క రించాలంటూ వార్త దినపత్రికలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలరని శీర్షిక ప్రచురణమైంది. నాటి వార్త నేటి నిజమైంది. వరిగడ్డితో వస్తున్న ట్రాక్టర్ గ్రామంలో ప్రవేశించగానే విద్యుత్ తీగల దాగి మంటలు వ్యాపించాయి. శర వేగంగా గడ్డికి అంటుకున్న మంట లు వ్యాపించడంతో చుట్టుపక్కల స్థానికులు కలిసి మంటలు ఆర్పే ప్రయత్నం చేసి సఫలీకృతులయ్యారు. స్థానికులు వెంటనే నీళ్ల ట్రాక్టర్ పై చల్లడంతో దాదాపు వరిగడ్డి సగం వరకు కాలిపోయింది. దీంతో రైతుకు పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు నాగేశ్వరరావు కోరారు.


వార్త
27 Mar 2025 - Page 3
ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు..
మిడుతూరు మార్చి 26 ప్రభాతవార్త:

## కాసులు కురిపిస్తున్న.. కుందూ మొరుసు..!

**- ప్రైవేటు సిబ్బంది పహారా**





**నంద్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** కుందూ మొరుసు కాసుల వర్షం కురిపిసున్నది. మొరుసును 20ట్రాక్టర్లు, రెండు జెసిబిలతో తోడి అవసరమైన చోటికి తరలిస్తున్నారు. ఇందుకు ప్రైవేటు సిబ్బంది పహారా కాస్తున్నారు. ఒక్కో ట్రాక్టరు రోజుకు 10నుంచి 15ట్రిప్పులు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఒక ట్రాక్టరు మొరుసు రూ.1500కు విక్రయిస్తున్నారు. ఈ ప్రకారం నెలలో లక్షలు గడిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని రెవెన్యూ, మైనింగ్ శాఖ వారు చోద్యం చూస్తున్నారు. రహదారుల్లో ఇసుక విక్రయాలు మాత్రమే చూసి ఉంటారు. ఇప్పుడు మొరుసు విక్రయాలకు కూడ స్థానం కల్పించారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం వెనుక యథేచ్ఛగా మొరుసు తవ్వకాలు సాగుతున్నాయి.

రాజకీయనాయకులు, అధికారులకు కల్పతరువుగా కుందూనది మారింది. కాంగ్రెస్, వైకాపా, తెలుగుదేశం ఏ ప్రతినిధి అధికారంలో ఉంటే ఆపార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నాయకులకు కామధేనువుగా మారింది. ధైర్యం పెట్టుబడిపెట్టి లక్షలు సంపాదిస్తున్నారు. తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో ఎవరు రాకుండ ప్రైవేటు సైన్యం ఉండటంతో ఆప్రాంతానికి వెళ్లాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మీడియా సైతం అక్కడకు వెళ్లి ఫోటోలు తీయాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో ఎవరైనా వస్తున్నారని చూడటానికి ప్రైవేటుసైన్యం మొబైల్ పార్టీలు తిరుగుతుండటంతో అటువైపు వెళ్లడానికి ఎవరు సాహసించలేకపోతున్నారు. నంద్యాల జిల్లా కావడం, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో నంద్యాలో కలెక్టర్, ఎస్‌పి, ఆర్‌డిఓ, తహశీల్దారు, మైనింగ్‌శాఖ, కెసికెనాల్ అధికారులు ఉన్నారన్న భయంలేకుండ మొరుసును ఇష్టారాజ్యంగా తవ్వకాలు సాగిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. రెండుజెసిబిలతో సుమారు 20నుంచి 30ట్రాక్టర్లు రయ్‌రయ్ మంటూ ప్రైవేటు వ్యక్తుల పొలాల్లో దుమ్మురేపుకుంటూ వెళుతుంటాయి. గతంలో ఎవరికి తెలియకుండ రాత్రివేళల్లో మొరుసు తవ్వకాలు జరిగేవి. ఇప్పుడు మాత్రం ఉదయం నుంచి అందరు చూస్తుండగానే ట్రాక్టర్లు వెళ్తున్నా ఒక్క అధికారికి కూడ కనిపించడం లేదని తెలుస్తోంది. మున్సిపల్ కార్యాలయం వెనుకవైపు నుంచి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో మొరుసు తరలిస్తున్నా సోషల్‌మీడియా, పత్రికల్లో రాస్తే కాని అధికారులకు తెలియదా?రెవెన్యూ, మైనింగ్, కెసికెనాల్ అధికారులు ఏమిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మొరుసు తరలించే వ్యాపారులు కొందరికి నెలనెల మామూలు, మరికొందరికి ప్రోటోకాల్ ఖర్చులకు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్, వైకాపా పార్టీలకు చెందిన ద్వితీయస్థాయి నాయకుల కనుసన్నల్లో మొరుసు తవ్వకాలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే. కూటమి ప్రభుత్వంలో బిజెపి, జనసేన లాంటి నాయకులు దూరంగా ఉన్నారు. తెలుగుతమ్ముళ్లు మాత్రం వచ్చిన అవకాశాన్ని వదులుకోలేకపోతున్నారు. మరోవైపు 20ఏళ్లుగా పార్టీకోసం కష్టపడ్డాం, ఇప్పుడు అవకాశం వచ్చింది, పెట్టిన ఖర్చులు రాబట్టుకోవడానికి మొరుసు అమ్ముకుంటున్నామని చెప్పడం విశేషం. ఏడాదిపాటు జరగనిది కేవలం నాలుగు నెలలు మాత్రమే మొరుసు తవ్వకాలు చేపట్టడం విశేషం. గతంలో ట్రాక్టరు మొరుసు రూ.700 నుంచి 800కు దొరికేదని, నేడు రూ.1500 నుంచి 1800కు కొనుగోలు చేయాల్సి వస్తుందని కొందరు పేర్కొంటున్నారు. లెవలింగులకు పనికి వస్తుండటం, తరిగిపోని ఆదాయం వస్తుండటంతో నేతల అనుచరులు మొరుసు విక్రయాలు సాగిస్తున్నారు. పరిస్థితి ఎలా ఉందంటే మీడియాసైతం అక్కడికి వెళ్లి ఫోటోలు తీయాలన్నా దాడులు చేస్తారని వెనుకంజవేస్తున్నారు. దూరం నుంచి ఫోటోలు తీయడం, ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవడమే. ఒక వేళ వార్త రాస్తే ఫోన్లలో బెదిరింపులు. నంద్యాలలో అంగ, ధన రాజకీయబలం ఉన్నవారు తక్కువ సమయంలో కోట్లు సంపాదించుకోవచ్చు. అందుకేనేమో నంద్యాల పోస్టింగ్‌కు అంత గిరాకీ. పోస్టింగులకు లక్షలు పెట్టి రావడం కోట్లు సంపాదించుకోవడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం ఎన్ని వార్తలురాసినా ప్రభుత్వం చర్యలు లేకపోవడంతో అధికారులు చెప్పిందే వేదంగా నడుస్తున్నది.

## శ్రీగిరిలో ఘనంగా అక్కమహాదేవి జయంతి

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్12, ప్రభాతవార్త** శ్రీశైలమల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన శివశరణి అక్కమహాదేవి జయంతోత్సవం శనివారంనాడు ఆలయ ప్రాంగణంలో ఉదయం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది. జయంతి వేడుకల్లో శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు పాల్గొన్నారు. అక్కమహాదేవి వారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ నిర్వహించడం జరిగింది. కాగా 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరనారిగా పేరొందిన అక్కమహాదేవి, శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ బాగస్వామిగా భావించి తరించింది. అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. అక్కమహాదేవి జయంతిని పురస్కరించుకోని సాయంకాలం భ్రామరీ కళావేదికపై అక్కమహాదేవి జీవిత విశేషాలపై డా.ఎం.మహంతయ్య వారి ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## అంగరంగా వైభంగా వీర హనుమాన్ విజయశోభాయాత్ర



**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ప్రతిసంవత్సరం అనవాయితీగా జరిగే పరమ పవిత్రమైన "వీర హనుమాన్ విజయశోభాయాత్ర"లో శ్రీరాముని బంటు నిజమైన హిందూ కార్యకర్త అయిన హనుమంతుడు జన్మించిన సందర్భంగా నిర్వహించే ఈ హనుమాన్ జయంతి చైత్ర శుద్ధపౌర్ణమి రోజున విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా ఎటుచూసినా దాదాపు 10 వేల మంది జైశ్రీరాం...అన్న నినాదాలు చేసుకుంటూ ఉరకలెత్తే యువకులు కాషాయం ధ్వజాలు, కండువాలు ధరించి కదం తొక్కారు. కర్నూలు పాతనగరం లలితాపీఠం నుంచి బుధవారపేటలోని ఓంశ్రీసీతారామాంజనేయస్వామి ఆలయం వరకు ఈశోభాయాత్ర కొనసాగింది. ఈరోజు ఇక నుంచి సాయంత్రం 5 గంటలకు విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అద్యక్షులు టిసి మద్దిలేటి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య, యర్రం విష్ణువర్ధన్‌రెడ్డి, కోశాధ్యక్షులు సందడి మహేశ్వర్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, విశేష సంపర్క విభాగం కన్వీనర్ ప్రతాపరెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, బాజాపా నాయకులు కగ్గోలు హరిష్ బాబు, వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, దండు శేషుయాదవ్, రాష్ట్ర టోలి సభ్యులు గోరంట్ల రమణ, మరియు లలితపీఠం వ్యవస్థాపకులు సుబ్బిస్వామి, "మహామంగళ హారతి చేసి ఈ వీర హనుమాన్ విజయశోభాయాత్ర"ను ప్రారంభించారు. ఈశోభాయాత్ర పాతనగరం జమ్మిచెట్టు నుండి చిత్తారి వీధి కూడలి, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ మీదుగా పూలబజార్, బుధవారపేటలోని ఓం శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంకు చేరింది. ఈకార్యక్రమంలో బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ మీనుగ రాజేష్, నీలి నరసింహ, ఈపూరి నాగరాజు, జిల్లా కార్యదర్శి గోవిందరాజులు, జిల్లా ఉపాధ్యక్షులు డా.లక్కిరెడ్డి అమరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు గిరిబాబు, జిల్లా సహాకార్యదర్శి అయోధ్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి వెలగలసాయిరాం, బజరంగదల్ జిల్లా కన్వీనర్ సాయి చామిరాజు, భగిరథ, గుజరాతి సురేష్, హరి, పరశురాం, రాము, కృష్ణ పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.

## దర్గా ఏ గఫారియాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్12, ప్రభాతవార్త:** వైఎస్సార్ కడప జిల్లా దర్గా ఏ గఫారియా ఉరుసు ఏ షరీఫ్ ఉత్సవాల సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దర్శించుకుని చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు చేశారు. అనంతరం దర్గా పీఠాధిపతులు హజరత్ ఫైజుల్లా గఫార్ ఆయన సోదరులు మాజీ ఎమ్మెల్యేకు మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు పోచా షీలారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాలు విడుదల..!

**- కర్నూలు జిల్లాలో పెరిగిన ఉత్తీర్ణత శాతం**
**- ద్వితీయ సంవత్సరంలో 83 శాతం రాష్ట్రంలో 11వ స్థానం**
**- 73 శాతంతో ఎనిమిదోవ స్థానంలో మొదటి సంవత్సరం**

**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు శనివారం విడుదల అయ్యాయి. ఈఏడాది మార్చి 1 నుండి 20వ తేది వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. కర్నూలు జిల్లాలో ద్వితీయ సంవత్సరం జనరల్‌విద్యార్థులు 18,093 మందికి గాను 14,967 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 83 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో కర్నూలు జిల్లా 11వ స్థానంలో నిలిచింది. మొదటిసంవత్సరం విద్యార్థులు 20,427 మందికి గాను 14,860 మంది పాస్ అయి 73 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో కర్నూలు జిల్లా 8వ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంత్రాలయంలో 72 మందికి గాను 63 మంది పాస్ అయి 85.5శాతంతో మొదటిస్థానంలో నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల అస్పరి ఫస్టియర్ సెకండ్ ప్లేస్ 99కి, 49కి 37 మంది 75.5శాతం ఫస్టియర్ థర్డ్ ప్లేస్, ఎమ్మిగనూరు గర్ల్స్ కళాశాల రెండు 96కి 2 11 మందితో 71.28 శాతంతో నిలిచింది. గోనెగండ్ల గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 108 మందికి గాను 10 మంది ఉత్తీర్ణులై 9,26 శాతంతో చివరిగా నిలిచింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో మంత్రాలయంలో 75 మందికి గాను 65 మంది పాస్ అయ్యారు. 86.67 శాతంతో మొదటిస్థానంలో నిలిచారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల అస్పరి సెకండియర్ విద్యార్థులు 67 మందికి గాను 58 మంది పాస్ అయి 86.57 శాతంతో రెండవస్థానంలో నిలిచారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల నాగులదిన్నె సెకండియర్ విద్యార్థులు 56 మందికి గాను 48 మంది ఉత్తీర్ణులై 85.71 శాతంతో మూడవస్థానంలో నిలిచారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల గోనెగండ్లలో మొత్తం 88 మందికి గాను 16 మంది ఉత్తీర్ణులై 18 శాతంతో చివరిస్థానంలో చిలిచింది. వృత్తి విద్యా కోర్సుల్లో మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ కర్నూలులో 46 మంది విద్యార్థులకు 42 మంది ఉత్తీర్ణులు అయి 91 శాతం మొదటిస్థానం సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల పత్తికొండ చివరి స్థానంలో 101 మంది విద్యార్థులకు గాను 51 మంది ఉత్తీర్ణులై 50 శాతం సాధించింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో కెవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) కర్నూలు 176 మందికి గాను 163 మంది ఉత్తీర్ణులై 93 శాతంతో మొదటిస్థానంలో నిలిచింది. చివరి స్థానంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు 99 మంది విద్యార్థులకు గాను 49 మంది ఉత్తీర్ణలై 50 శాతం సాధించింది.

## తుంగభద్ర తీరం.. శ్రీరామలింగేశ్వర తోరణం..!

**- అశేష భక్తజన సందోహం మధ్య శ్రీరామలింగేశ్వర రథోత్సవం..**



**కందుకూరు(కోసిగి), ఏప్రిల్ 12, ప్రభాతవార్త** పవిత్ర తుంగభద్ర నదీతీరం ఆధ్యాత్మికంగా మారింది..శనివారం సాయంత్రం అశేష జనసందోహం మధ్య శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ జరిగింది..కనుమలో సూర్య భగవానుడు తలవాల్చుతుండగా భక్తులు జయ జయ ధ్వనులు పలుకుతుండగా స్వామి వారి రథం అత్యంత రమణీయంగా ముందుకు సాగింది.. పండితులు వేద మంత్రాలు పఠిస్తుండగా రథంపైకి అరటిపండ్లను విసురుతూ భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు.. ముందుగా ఉదయం నుండే పూర్ణహోమం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులను అందించారు ప్రముఖ పీఠాదిపతులు.. ఈ సందర్భంగా వీర తపస్వీ వీరభద్ర శివాచార్యులు, అభినవ మహాంత మహాస్వాములు, మహాస్వాములు ప్రత్యేక హోమాలు నిర్వహించారు..అంతకు ముందు నూతనంగా ఏర్పాటు చేసిన రాజగోపురంకు మహా కుంభాభిషేకం, కలశాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు.. ముఖ్యంగా ఈ ఉత్సవంకు త్రేతా యుగంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగంకు భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పల్లకిపై దేవాలయం నుండి తీసుకువచ్చి రథంపై కూర్చోబెట్టారు.. అనంతరం పండితులు వేదమంత్రాలు చదువుతుండగా రథంను అశేష భక్తజనులు తాడుతో ముందుకు లాగి తమ భక్తిను చాటుకున్నారు.. సుమారు రెండు వందల మీటర్ల వరకు రథంను లాగి అక్కడే పొలాల్లో వెలసిన శ్రీబసవేశ్వర విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత రథంను తిరిగి యదాస్థానంలో చేర్చడంతో ఈ రథోత్సవం ముగిసింది.. ఈ సమయంలో వచ్చిన మహాస్వాములందరిని ప్రత్యేక పూలమాలతో శాలవాలతో ఆలయ కమిటీ సభ్యులు గౌతం బాబు, గ్రామ పెద్దలు బెట్టన్నగౌడ్‌లు వారిని ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తరుపున వారి తనయులు ప్రదీప్‌రెడ్డి, కోసిగి మండల వైకాపా ఇంచార్జి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, అలాగే టీడీపీ మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్రరెడ్డి, మండల నాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డిలు వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు.. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించి మహాస్వాములచే ఆశీర్వాదాలు తీసుకున్నారు..ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎఎస్ఐ తిరుమల నాయక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు..



## నంద్యాలలో బరితెగిస్తున్న.. భూకబ్జాదారులు..!?

**- ఇదేమిటని ప్రశ్నిస్తే మారణాయుధాలతో దాడి**

**నంద్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాలలో భూకబ్జాదారులు బరితెగిస్తున్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో ఎలాగైనా ఆక్రమించుకుని సొమ్ముచేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఏమిటని అడిగితే భూయజమానులపై మారణాయుధాలతో దాడిచేస్తున్నారు. నంద్యాల పద్మావతినగర్‌లో కటికం భరత్ కుమార్‌కు ఐదుసెంట్ల స్థలం ఉంది. బాగా విలువ పెరిగిన ఈ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. ఎలాగైనా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఘటనపై పలుమార్లు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని బాధితుడు వాపోతున్నారు. నంద్యాలలో ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్న వైద్యుడు విజయ్‌బాబు, అతని తండ్రి కబ్జాచేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిసున్నారు. గతంలో ఒకసారి తనపై మారణాయుధాలతో దాడిచేశారని భరత్ ఆరోపిస్తున్నారు. మరోసారి తనపై తనకొడుకుపై దాడి చేయగా ప్రజలు రావడంతో తప్పించుకున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు ప్రాణహాని ఉందని ఆత్మరక్షణ కల్పించాలని కోరుతున్నారు. స్థలానికి సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. తన చెల్లెలు సొసైటీకి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిందన్నారు. 2016లో అనుమతులు ఇచ్చారన్నారు. తనకు ఉన్నతాధికారులు న్యాయం చేయాలని భరత్‌కుమార్ డిమాండు చేస్తున్నారు.

## ఇదేమి పని సారూ..!

**: ప్రభుత్వ పథకాల దరఖాస్తులు చెత్త పాలేనా**
**: చెత్త కుప్పలో ప్రజల ధరఖాస్తులు**
**: సచివాలయం ఉద్యోగుల నిర్లక్ష్యమా..**
**: చెత్తబుట్టలో జగన్ నవరత్నాల కరపత్రాలు**




**ప్యాపిలి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు మారడం సహజం. పాలకులు మారినా ప్రతిసారి పథకాలకు పేర్లు మార్చడం, అమలులో జరిగిన లోపాలను ఆరా తీసి గత పాలకులపై కక్షయ సాదింపు చర్యలు తీసుకోవాలనే తాపత్రయం నేటి నాయకులలో అధికంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సిన అధికారులు కూడ పాలకపక్షానికి వంత పాడుతూ పబ్బం గడుపుతున్నారు. సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి నవ రత్నాలు పేరుతో పథకాల కోసం ప్రజలు చేసిన ధరఖాస్తులు చెత్త కుప్పల పాలు కావడంపై ప్రభాత వార్త కథనం. మండల పరిధిలోని కలచట్ల గ్రామ సచివాలయంలో ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు చెత్త కుప్పలలో కనిపించడంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల కోసం పెట్టుకున్న దరఖాస్తులు సచివాలయంలో ఉండకుండ చెత్తకుప్పలుగా పారా వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల అప్లికేషన్లతో పాటు జగన్ బొమ్మలు ఉన్న నవరత్నాల కరపత్రాలను పారవేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సచివాలయంలో జగన్ బొమ్మ కనిపించడం ఇష్టం లేని సచివాలయ సిబ్బంది కరపత్రాలతో పాటు ప్రజల దరఖాస్తులు బజారులో పార వేయడం చర్చగా మారింది. తాము పెటుకున్న దరఖాస్తులు చెత్తబుట్టలో వేయడం ఏమిటి సారూ అని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి నిర్లక్షయంగా వ్యవహరించిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు...





# అశేష భక్తాదుల మధ్య వీర హనుమాన్ శోభయాత్ర

**హోళగుంద, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుంద లోని హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం సాయంకాలం బాలాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన వీర హనుమాన్ శోభాయాత్ర అశేష భక్తాదులు జనవాసుల మధ్య అంగరంగ వైభవంగా రమణియంగా కషాయ పథాకాల మధ్య వైభవంగా జరిగింది బాలాంజనేయ స్వామి మిత్రమండలి సభ్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ నాయకుల ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర హోళగుంద పురవీధుల గుండా జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లింది. సాంప్రదాయం, సాంస్క ృతిక కార్యక్రమాలకు నిలయము అయినా భారతదేశంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా హనుమాన్ జయంతి శోభాయాత్రను గోరువయ్యలను నృత్యం, నందికోలు, పలు రకాల సాంస్క ృతిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం బాలాంజనేయ స్వామి దేవాలయం ఆవరణ నందు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. అదేవిధంగా ఊరేగింపు కార్యక్రమానికి సహకరించిన పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డి,ఎస్,పి వెంకటరామయ్య సి,ఐ లు 6 గురు తో



పాటు, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్, మహబూబ్ బాషా, ఆధ్వర్యంలో 120 మంది పోలీస్ సిబ్బందితో, డ్రోన్, బాడీ ఓన్ కెమెరాలు, బాష్ప వాయువు యంత్రాలతోగట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. శోభాయాత్ర కార్యక్రమం విజయవంతంగా సాగించిన కామ సహకరించిన గ్రామస్తులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## నేడు రామళ్లకోటలో వనంశ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం

**వెల్దుర్తి, ఏప్రిల్12, ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామంలో ఆలయకమిటీ, గ్రామపెద్దల సహకారంతో వనం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుంచి 14వ తేదీవరకు దాతలు, భక్తుల సహకారంతో నిర్వహిస్తు న్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం పల్లకీసేవ, రాత్రి రథసంప్రోక్షణం, మహామాయపూజ, రథబలిప్రధానం, రథహోమం-కొప్పరపు వెంకటరామయ్యశెట్టి కుమారులు, దాదిరెడ్డి వినయ్‌రెడ్డి, దాదిరెడ్డి మెహతాజీరెడ్డిచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలు మాట్లాడుతూ ఈనెల13న ఆదివారం సాయంత్రం శ్రీవనంలక్ష్మీవెంకటేశ్వరస్వామి వార్ల రథోత్సవం కొప్పరపు రామయ్యశెట్టి ,కుమారులు, దాదిరెడ్డి సురేంద్రనాథరెడ్డి, దాదిరెడ్డి జగన్నాథరెడ్డిచే నిర్వహించబడునన్నారు. రాత్రి పారువేట-చదువుల మూగి నరసింహుడు, మల్లికార్జున, పెద్దమద్దయ్య, మహేష్‌లచే జరుపబడున న్నారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పి.నిర్మల, ఎంపిటిసి శ్రీమతి కొత్తూరు నాగలక్ష్మమ్మ, ఆలయకమిటీ ఛైర్మెన్ పి.యల్లయ్య, వెల్దుర్తి గ్రూపు దేవస్థానాల కార్యనిర్వాహణ అధికారి బి.ఆంజనేయులు, పంచాయతీకార్యదర్శి రాధిక, విఆర్వో వెంకటేశ్వర్లు ,గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలం ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

**వెల్దుర్తి, ఏప్రిల్12ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. ఆ ఫలితాల్లో బాలికలే పైచేయిగా నిలిచారు. వెల్దుర్తిలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినీలు వందకు వందశాతం పాసయ్యారు. సీనియర్ ఇంటర్‌లో(69/69)జూనియర్ ఇంటర్‌లో(73/73)ఉత్తీర్ణత సాధించారు. వీరిలో సీనియర్ బైపీసిలో జి.అంకిత 980/1000 మార్కులతో రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లోనే ద్వితీయస్థానంలో నిలిచింది. సీనియర్ ఎంపిసిలో జి.శ్రావణి 976/1000, సీనియర్ బైపిసిలో ఏ.గీత 972/1000, సీనియర్ ఎంపీసీలో ఎం.స్వరూపరాణి 973/1000, సీనియర్ బైపీసీలో శాంతి సుధ 969/1000 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో కె.ప్రసన్న 456/470, బి.ఆదిలక్ష్మీ 453/470, బైపీసీలో ఎస్.అరుణ 434/440, ఎమ్.వెన్నెల 432/440 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన విద్యార్థినీలందరిని అభినందించారు. తమ పిల్లలు ఇంతటి విజయానికి కారకులైన ప్రిన్సిపాల్‌ను, లెక్చరర్లను తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ సీ ్వట్లు పంచిపెట్టారు.

**-ప్రభుత్వ జూనియర కళాశాలలో సెకండియర్‌లో 67 శాతం, జూనియర్ ఇంటర్‌లో 46 శాతం ఉత్తీర్ణత.. :** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో వెల్దుర్తి పట్టణ సమీపంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలికలు సీనియర్, జూనియర్ ఇంటర్‌లో 100 శాతం ఫలితాలు సాధించారు. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 67 శాతం, జూనియర్ ఇంటర్‌లో 46 శాతం పాసయ్యారు. సెకండియర్ ఎంపీసీలో అబ్దుల్ ఫయాజ్ 1000కి 965 మార్కులు, సీనియర్ బైపీసీలో అఫ్సా తబుస్సుమ్ 1000కి 946 మార్కులు, సీనియర్ హెచ్ఇసిలో నరసింహుడు 1000కి 944 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్‌లో ఎంపిసీలో సౌమ్య 470కి 419 మార్కులు, బైపీసలో షేక్ షహెనాజ్ 440కి 417, షేక్.మెహర్‌జహాన్ 440కి 410 మార్కులు సాధించారు. కెజిబివి పాఠశాలలో ఎంపిసి గ్రూప్‌లో 73 శాతం పాసైనట్లు ప్రిన్సిపాల్ షాకీరాబేగం తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో సౌభాగ్యలక్ష్మీ 1000కి 947, ఆకాంక్ష 1000కి 906 మార్కులతో ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్‌లో 65.51 శాతం పాసయ్యారు. వీరిలో జూనియర ఎంపిసిలో ఏ.లిఖిత 456 మార్కులతో జిల్లాలోని కెజిబివిల్లోనే ప్రథమస్థానంలో నిలిచింది. బి.నిఖిత 438 మార్కులు సాధించింది. మంచి మార్కులతో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఇఓ-1 ఇందిర, ఎంఇఓ-2 రమేష్, డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసూన, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణంరెడ్డి, కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ షాకీరాబేగంలు అభినందించారు.

## ఇంటర్మీడియేట్ ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

**అవుకు, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో అవుకులోని ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. రెండవ సంవత్సరం ఎంపిసి గ్రూప్‌లో పి.పుష్పచరిత 1000/970 మార్కులు, చరిత 1000/935 మార్కులు, శ్రీవాణి 1000/938 మార్కులు, ఆర్.భార్గవి చరిత 1000/935 మార్కులు, బైపీసీ గ్రూప్‌లో డి.వైష్ణవి 1000/960మార్కులు, పి.దినా కుమారి 1000/857మార్కులు అలాగే మొదటి సంవత్సరంలో ఎంపిసి గ్రూప్‌లో కె.భార్గవి 470/453మార్కులు, వై.శ్యామల 470/443 మార్కులు, బి.చర్విత 470/439మార్కులు, సీఈసీ గ్రూప్‌లో ఎస్.లలిత 500/450 మార్కులు, ఎం.రేష్మా 500/425మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 83శాతం, ద్వితీయ సంవత్సరంలో 81శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ హేమీమా తెలిపారు.

## తాలుకా, మండల టాపర్‌గా నిలిచిన ఎంఎ జూనియర్ కళాశాల

**చాగలమర్రి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో చాగలమర్రి మండలంలో 93శాతం ఉత్తీర్ణతను చాగలమర్రి ఎంఎ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించారు. బైపిసిలో సి.ఇస్త్రియా అనే విద్యార్థిని 974, ఎంపిసిలో ఎస్‌జె.అఫ్రోజ్ 964మార్కులు సాధించి ఆళ్లగడ్డ తాలుకా, మండల స్తాయిఇలో ప్రథమస్థానంలో నిలిచింది. అలాగే ప్రైవేటు కళాశాల విద్యార్థులతో పోటీపడిన స్థానిక కెజిబివికి చెందిన చిన్నదస్తగిరమ్మ, రసూల్‌బీ అనే విద్యార్థినులు ద్వితీయసంవత్సరం బైపిసిలో 951, 947 మార్కులు సాధించి గతేడాది కంటె అత్యుత్తమ ఫలితాలు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు. వాసవి కళాశాలకు చెందిన విద్యార్థులు జి.తేజేశ్వర్, వైష్ణవిలు ఎంపిసిలో 950,943 మార్కులు సాధించి మూడవస్థానంలో నిలిచారు. అదేవిధంగా మహర్షికళాశాలకు చెందిన విద్యార్థిని మేషకీర్తన బైపిసిలో 924మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో కెజిబివి 47శాతం, వాసవీకళాశాల 42శాతం, ఎంఎ జూనియర్ కళాశాల 43శాతం, మహర్షి జూనియర్ కళాశాల 55శాతం, ముత్యాలపాడు ఒకేషనల్ జూనియర్ కళాశాల 80శాతం మేర ఉత్తీర్ణత సాధించి ఫలితాల్లో సత్తా చాటుకున్నారు.

## నూతన భవన నిర్మాణం కోసం విరాళం అందజేత

**కౌతాళం, ఏప్రిల్12, ప్రభాతవార్త;** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి దేవస్థానంలో నూతన భవన నిర్మాణణ కోసం అనంతపురంకు చెందిన కీ.శే.శ్రీమతి జె.ఇందిరాభాయి వైఫ్ ఆఫ్ ఉరుకుందరావు శనివారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. దేవసా ్థ కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ విజయరాజు దాతలకు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి బాండు పేపర్ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ఎప్పటికప్పుడు తమవంతుగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ జె.వీరేష్, దేవస్థ ్న సిబ్బంది పాల్గొన్నారు.

## 28న దుర్గా భోగేశ్వర ఆలయ భూముల బహిరంగ వేలం

**గడివేముల, ఏప్రిల్12, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయానికి సంబంధించిన భూములను ఈనెల 28వ తేదీన బహిరంగ కౌలు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ ఎల్.రమానుజన్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయానికి సంబంధించి 142 ఎకరాల 25 సెంట్లు భూమికి సంబంధించి బహిరంగ కౌలు వేలాన్ని ఈనెల 28వ తేదీన నిర్వహిస్తామన్నారు. హిందూ దేవదాయశాఖ ధర్మదాయశాఖ చట్టం 30/87 మేరకు నిర్వహిస్తామని, ప్రతి పాటదారుడు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాలో పాల్గొనాలన్నారు. దేవస్థానానికి పాత బకాయిలు ఉన్న వారు గానీ, దేవస్థానంపై దావాలు వేసినవారు గానీ పాటలో పాల్గొనరాదన్నారు. పాట పూర్తి అయిన వెంటనే ఎహచ్చు పాటదారుడి డిపాజిట్ తప్పా మిగతా వారి డిపాజిట్ వాపసు ఇవ్వడం జరుగుతుందన్నునరు. సదరు భూములను 3 సంవత్సరాలపాటు (2025-26 నుంచి 2027-28) వరకు కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మహిళలు క్రీడల్లో రాణించాలి

**దేవనకొండ, ఏప్రిల్12, ప్రభాతవార్త;** మహిళలు క్రీడల్లో రాణించాలని ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ అన్నారు. శనివారం మండలంలోని బంటుపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం, జాతీయ స్థాయి మహిళల కబడ్డీ పోటీల సందర్భంగా బంటుపల్లి వెంకటస్వామిగౌడ్ ఆహ్వానం మేరకు ఆలూరు టీడీపీ మాజీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ హాజరయ్యారు. జాతీయస్థాయి మహిళా కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి విచ్చేసిన కోట్ల సుజాతమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బడిగింజల రంగన్న, ఈదులదేవరబండ సుభాన్, వెంకటస్వామిగౌడ్, కప్పట్రాళ్ల మల్లికార్జున, మాల బండ్లయ్య, ఉప సర్పంచ్ సుభాన్, నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు రాజాసాహెబ్, శ్రీరాములు, లక్ష్మన్న, టీవీ రామంజిని, వీరేష్, మహేష్‌రెడ్డి, మురళీ, ఐటీడీపీ అధ్యక్షులు రామాంజనేయులు, చాంద్‌బాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**గడివేముల, ఏప్రిల్12, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారంనాడు విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మండలకేంద్రమైన గడివేములలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో షేక్‌ఫైజా 981/1000 మార్కులు, అలాగే ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో శ్రీ సంధ్య 470 మార్కులకు 447 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 54 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో పి.మహిమలత 936 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో బి.మానస 421 మార్కులు సాధించిందని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఏడు మంది విద్యార్థినీలు పరీక్షలు 6 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 24 మంది విద్యార్థినీలకు గానూ 6 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రూబీనా తెలిపారు.

## కబడ్డీ విజేతగా కొలిమిగుండ్ల జట్టు

**బేతంచెర్ల, ఏప్రిల్12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కొలిమిగుండ్ల జట్టు విజేతగా నిలిచింది. పలు జట్లు విజయం కోసం హోరాహోరీగా తలపడ్డాయి. ఇందులో కొలిమిగుండ్ల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.25వేలు, పెట్నికోట జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.15వేలు, బేతంచెర్ల జట్టు మూడవ స్థానంలో నిలిచి రూ.10వేలు కైవసం చేసుకున్నాయి. విజేతలకు ఆలయ నిర్వాహకులు, వాల్మీకి సంఘం నాయకులు బహుమతులను అందజేశారు.

## కొలిమిగుండ్ల జూనియర్ కళాశాలలో టాపర్లు నిలిచిన ఆరు మంది విద్యార్థులు

**కొలిమిగుండ్ల, ఏప్రిల్12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మార్చి 2025లో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 34 మంది ఉండగా వీరిలో 26 మంది ఉత్తీర్ణులై 76 శాతం ఫలితాలను సాధించారు. వీరిలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వి.నారాయణ 1000/960 మార్కులు, డి.మౌనిక 1000/960మార్కులు, కె.వీరభద్రుడు 1000/879మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు 84మందికి గాను 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 57 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో ఎస్.షేక్షావలి 470/428 మార్కులు సాధించగా, కె.రామభద్రుడు 440/394మార్కులు, ఓ.రబియా 500/440మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మంచి ఫలితాలను సాధించినందుకు అధ్యాపకులకు, విద్యార్థులకు అభినందనలు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన రుద్రవరం ఆదర్శపాఠశాల

**-ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు**

**రుద్రవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ జూనియర్ ఎంపిసి విభాగంలో కావ్య456/470 మార్కులు సాధించారన్నారు. సీనియర్ సిఇసి విభాగంలో 1000 మార్కులకు గాను సంధ్యరాణి 945 మార్కులు, బైపిసిలో శరణ్య931, లక్ష్మీప్రసన్న 934, జయలీల 924, ఎంపిసిలో పావని 922 మార్కులు సాధించారన్నారు. సీనియర్ విభాగంలో 800 కంటె ఎక్కువ మార్కులు చాలా మంది విద్యార్థులు సాధించారన్నారు. జూనియర్ బైపిసిలో 440 మార్కులకు గాను సంధ్య 409, సునీత 402, జూనియర్ సిఇసిలో భార్గవి 393/500 మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘనవిజయాలు సాధించడానికకి అత్యుత్తమ విద్యా ప్రణాళికలతో పాటు ఉపాధ్యాయబృందం, అధ్యాపకులు, స్కూల్ సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం అభినందించారు.

## పార్థసారధి నోరు అదుపులో పెట్టుకో

**-ఆలూరు ఎంఎల్‌ఏపై దుర్భాషలాడటం సరికాదు**

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఆదోని ఎంఎల్ఏ పార్థసారధి నోరు అదుపులో పెట్టుకోవాలని వైకాపా మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపిటిసి భాస్కర్‌లు హెచ్చరించారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలులో డిఆర్‌సి సమావేశంలో ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరూపాక్షి సమస్యను ప్రస్తావిస్తుండగా ఆదోని ఎంఎల్ఏ పార్థసారథవి వీధిరౌడీలాగ మాట్లాడటం సరికాదన్నారు. ప్రజాసమస్యలు ప్రస్తావించకుండ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికార దాహంతో మా నాయకుడి గురించి మాట్లాడితే ఊరుకోమన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎంఎల్ఏకు క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు అరికెరవీరేష్, వరుణ్‌రాజు, పత్తికొండరాజు, వీరేష్, రాజశేఖర్, నాగేంద్ర, తిక్కస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల జూనియర్ కళాశాలలో

**-ఫస్ట్ ఇయర్ 9శాతం, సెంకడ్ ఇయర్ 18 శాతం పాస్**

**గోనెగండ్ల, ఏప్రిల్, 12, ప్రభాతవార్త :** గోనెగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం ప్రతి ఏడాది తగ్గిపోతుంది. ఈ ఏడాది మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్‌లో 115 మంది విద్యార్థులకు గాను కేవలం 10 మంది మాత్రమే (9శాతం)మాత్రమే పాస్ ఆయ్యారు. రెండువ సంవత్సరంలో 91 మందికి గాను 16 మంది మాత్రమే (16శాతం) పాస్ ఆయ్యారు. దీంతో జూనియర్ కళాశాల విద్యాబోధన పట్ల పిల్లల తల్లిదం డ్రులు ఆగ్రహం వ్యక్తి చేస్తున్నారు. ఇక కేజీబీవీ పాఠశాలలో మొదటి సంవత్సరం 22 మంది కి గాను 14 మంది పాస్ ఆయ్యారు. రెండువ సంవత ్సరం 20 మందికి గాను 12 మంది పాస్ ఆయ్యారు. ఇక మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ పలితాలలో తమ ప్రతిభను కనపరిచారు. జూనియర్ ఇంటర్‌లో 126 మంది విద్యార్థులకు గాను 57 మంది విద్యార్థులు పాస్ ఆయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 113 మందికి గాను 80 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ ఎంపీసీ విద్యార్థి మహేంద్ర 974 మార్కులు సాధించాడు. సీనియర్ ఎంపీసీలో సంధ్య 974 మార్కులు, ఎంపీసీలో అనిత 970 మార్కులు, సీనీయర్ బైపీసీలో శ్రీజా 974 మార్కులు, సీఈసీలో వైశాలి 934 మార్కులు సాధించారు. జూని యర్ ఎంపీసీలో శిల్ప 439, ఇందు435, సోని 430, బైపీసీలో చంద్రకాలి 416 సాధించారు.

## యువతను మంచి మార్గంలో నడిపేది క్రీడలే

**కొత్తపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో ఉన్న యువత చెడు మార్గాల నుండి మంచి మార్గంలో నడిపేది క్రీడలే అని కొత్తపల్లి సిఎస్ఐ సంఘం ప్రెస్బిటేట్ చైర మ్న్ రెవ. బి భరత్ దివాకర్ బాబు, టిడిపి క్లస్టర్ కో ఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, మండల కో-అప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ తెలిపారు. శనివారం మండలంలోని శివపురం గ్రామంలో దళిత కాలనీ పెద్దలు యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలను ప్రారంభించారు ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న యువత చెడు మార్గాల నుంచి మంచి మార్గంలో నడిపేది క్రీడలే అన్నారు. ప్రతి యువకుడు చెడు వ్యసనాలకు బానిసలు కారాదన్నారు. అనంతరం జిల్లాస్థాయి క్రీకెట్ పోటీలను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు నాగార్జున, దళిత కాలనీ పెద్దలు యేసన్న, వెంకటేశులు, విజయ్‌కుమార్, యువకులు ప్రవీణ్, రాజేష్, సురేష్, ఓబులేసు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో విజయదుందుబి మ్రోగించిన ఎస్ ఆర్ జూనియర్ కళాశాల

**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఇంటర్మీడియేట్ ఫలితాల్లో కర్నూలు ఎస్ఆర్ జూనియర్ కళాశాల స్థాపించిన నాల్గవ సంవత ్సరం కూడ ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జోనల్ ఇంచార్జీ శ్రీ రఘువీర్ హర్షం వ్యక్తం చేశారు. నాల్గవ సంవత ్సరంలో కూడ అదేసూ ్ఫర్తితో ర్యాంకుల పరంపర కొనసాగుతున్నందుకు ఎంతో ఆనందంతో ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులతో ఇంత పెద్ద ఎత్తున ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను డీన్ కిరణ్‌కుమార్ ఏజీఎం ని ప్రిన్సిపాల్స్‌కు, లెక్చరర్‌లకు, బోధనేతర సిబ్బందిని జోనల్ ఇంచార్ ్జ టి రఘువీర్ అభినందించారు. రెసిరెన్షియల్ కళాశాలల్లో ఈ ఫలితాలు ఏవరు సాధించలేనిది మా ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించడానికి కారణం అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన అత్యుత్తమ ప్రణాళిక, ఒత్తిడిలేని విద్యాబోధన . రాష్ట్రస్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి కీర్తిప్రతిష్టలు సాధించిన విద్యారు ్థలందరికి అభినందనలు తెలిపారు. ఫలితాలు సాధించడానికి కారణమైన ఎస్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఏ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, జి ఎం రాజేంద్రప్రసాద్‌లకు జోనల్ ఇంచార్జీ టి రఘువీర్, డి కిరణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన సన్మానం

**పగిడ్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా 5-7- 2022 నుండి 1-4-2025 వరకు పనిచేసి అసిస్టెంట్ ఆకాడమిక్ మానిటరింగ్ అధికారిగా మంగళగిరికి బదిలీపై వెళ్లిన కొణిదె సుజనను ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్కూల్ అద్యాపక బృందం శనివారం దుశ్శాలువ కప్పి పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అమె చేసిన సేవలను కొనియాడారు. సన్మానం చేసిన అధ్యాపబృందానికి ఎఎంఓ సుజన కృతజ్ఞతలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన హుసేన్‌బాషను సన్మానించిన ఆల్‌మాదద్ ఫౌండేషన్

**నంద్యాల, ఏ ప్రిల్ 12, ప్రభాతవార్త :** నంద్యాల బార్‌అసోసియేషన్‌లో శుక్రవారం జరగిన ఎన్నికలో అధ్యక్షులుగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది హుసేన్‌బాషను ఆల్‌మాదద్ ఫౌండేషన్ ఛైర్మన్ ఆకుమల్లరహీం, ఆయన మిత్రబృందం శనివారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుమల్లరహీం మాట్లాడుతూ ముస్లిం సామాజికవర్గంలో న్యాయవాద వృత్తిలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించి వివాదరహితుడిగా మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. గతంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టరుగా సేవలందించారని, మంచిసేవాగుణం కలిగిన హుసేన్‌బాషను న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం మంచిపరిణామమన్నారు. నంద్యాల బార్ అసోసియేషన్ చరిత్రలో ముస్లిం అధ్యక్షుడిగా ఎన్నికకావడం గర్వకారణమన్నారు. ఎన్నికయ్యేందుకు సహకరించిన ప్రతి న్యాయవాదికి ఫౌండేషన్ తరపున ఆకుమల్లరహీం కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు హుసేన్‌బాష మాట్లాడుతూ అభినందిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఎన్నుకున్న వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండ అందుబాటులో ఉండి నిజాయితీగా సేవలందిస్తానని స్పష్టం చేశారు. ఫౌండేషన్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మాదద్ ఫౌండేషన్ సభ్యులు నబీరసూల్, రహంతుల్లా, మౌలాలి, అబ్దుల్ మసీద్, చిరువ్యాపారుల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్12, ప్రభాతవార్త**

పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శనివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఇంటర్‌ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన మోడల్ కళాశాల విద్యార్థి ఎల్లప్పనాయుడు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మోడల్ కళాశాల ఎంపిసి విద్యార్థి ఎల్లప్పనాయుడు 953మార్కులు సాధించి ఆలూరు మండల టాపర్‌గా నిలిచారు. ఆలూరు కెజిబివి బైపిసి విద్యార్థిని సునీత 912 మార్కులతో రెండవస్థానంలో నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బసవరాజు 908మారు ్కలు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మండల టాపర్‌గా నిలిచిన ఎల్లప్పనాయుడును మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ రాఘవరావు, రెండవ స్థానంలో నిలిచిన సునీతను ప్రిన్సిపాల్ సుహాసిని, మూడవస్థానంలో నిలిచిన బసవరాజును ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా ప్రారంభమైన దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధ్వజస్థంభ పునఃప్రతిష్ఠ వేడుకలు

**రుద్రవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండలకే ంద్రమైన రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన దొర్విలక్ష్మీనరసింహస్వామి ఆలయ ధ్వజస్థంభ పునర్నిర్మాణ ప్రతిష్ఠ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన ఆలయం స్థానంలో యువకులు బృందంగా ఏర్పడి ఆలయాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. ఆలయం ముందు సా ్వమికి ఎదురుగా 30అడుగుల రాతి ధ్వజస్థంభాన్ని ఏర్పాటుచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దాతల సహకారంతో ఆలయం ధ్వజస్థంభం పునర్నిర్మాణం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం వేడుకల సందర్భంగా శనివారం హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు అన ్నప్రసాద వితరణ చేశారు. వేడుకల సందర్భంగా వృషభరాజముల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికసంఖ్యలో భక్తులు హాజరై ఈవేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన అనంత కళాశాల విద్యార్థులకు అభినందనలు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆళ్లగడ్డ అనంత కళాశాల విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ ఫలితాలకు కృషిచేసిన అధ్యాపక బృందాలను అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి, చైర మ్న్ అనంత విజయలక్ష్మి అభినందించి సత్కరించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసి విభాగంలో జి శివారెడ్డి 1000 మార్కులకు 959 మార్కులు, సిఈసి విభాగంలో పి శిరిష 1000 మార్కులకు 929 మార్కులు, కె పూర్ణచంద్ర 890 మార్కులు, కె గాయత్రి 884 మార్కులు, కె మల్లేశ్వరీ 881 మార్కులు మరికొందరు మంచి మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసి విభాగంలో టి వాసవి 470 మార్కులకు 364 మార్కులు, రిక్సాన 364, ఎం స్వాతి 347, బైపీసి విభాగంలో ఎం నవీన 440 మార్కులకు 350 మార్కులు, సిఈసి కె పూజిత 500 మార్కులకు 402 మార్కులు, వి శ్రీనాగవల్లి 400, కె వెంకట సుబ్బయ్య 320 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవికి పౌర్ణమి ప్రత్యేక పూజలు

**బనగానపల్లె, ఏప్రిల్12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందవరంలో కొలువైన శ్రీ చౌడేశ్వరిమాతకు పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి మూల మూర్తికి విశేష పూజలు నిర్వహించి అనంతరం యాగశాల నందు చండీహోమం నిర్వహించారు. సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష అలంకరణచేసి పల్లకిసేవ మరియు సహస్ర దీపాలంకరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిని జి.కామేశ్వరమ్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించిన ఏపీ మోడల్ కళాశాల

**బనగానపల్లె, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఇంటర్మీడియేట్ ఫలితాల్లో బనగానపల్లె ప్రభుత్వ ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ రామలక్ష్మి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 61 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 45 మంది ఉత్తీర్ణులయ్యారని అందులో 453 మార్కులతో రాఘవి టాపర్‌గా నిలిచిందని ఆమె తెలిపారు. అలాగే రెండవ సంవత్సరంలో 16మందికిగాను 14 మంది ఉత్తీర్ణత సాధించగా మాధవ అనే విద్యార్థి 1000/957 మార్కులు సాధించారని ఆమె తెలియజేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను, అతు ్యత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

## ఇంటర్మీడియేట్ ఫలితాల్లో కేజీఆర్ విజయ పరంపర

**బనగానపల్లె, ఏప్రిల్12, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో కేజీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించినట్లు కరస్పాండెంట్ కె.రామచంద్రారెడ్డి శనివారం తెలిపారు. ఇంగ్లిష్ మీడియం మొదటి సంవత్సరం ఎంపిసి నందు ఇల్లూరు కొత్తపేటకు చెందిన ఆర్.జమీలా 470/460మార్కులు, బైపిసి నందు ఉసేనాపురానికి చెందిన ఎస్.సుభానా 440/401మార్కులు, సిఈసి నందు నందివర్గానికి చెందిన షమీరా 500/430 మార్కులు అలాగే రెండవ సంవత్సరం ఇంగ్లిష్ మీడియం నందు ఎంపిసిలో గోనవరానికి చెందిన బి.వి.నిహారిక 1000/969మార్కులు, బైపిసి నందు గోనవరానికి చెందిన అయేషా 1000/958మార్కులు, సిఈసి నందు బనగానపల్లెకు చెందిన పి.లతీఫా తబసుమ్ 1000/938మార్కులు సాధించి అతు ్యత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తూ ఇంతటి విజయానికి కృషిచేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ టి.వి.సదాశివమూర్తి అభినందనలు తెలియజేశారు.

# ఈక్యూబ్ 2025 అశోకా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కార్యక్రమం

**కర్నూలు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** అశోకా మహిళా ఇంజనీరింగ్ కళాశాల వార్షిక కార్యక్రమంగా నిర్వహించిన ఈక్యూబ్ 2025 ఉత్సవాలు ఏప్రిల్ 8 నుండి 12 వరకు వైభవంగా జరిగాయి. ఈ ఐదు రోజుల వేడుకల్లో విద్యార్థినులు సాంస్కృతిక మరియు క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు చెన్నై కుల్ఫీ ప్రధాన స్పాన్సర్‌గా, ఆగస్ట్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సహ స్పాన్సర్‌గా వ్యవహరించారు. స్కూల్ డేస్ గుర్తు తెచ్చేలా - డ్యాన్స్‌లు, పాటలు, స్కిట్స్, సందడి, ఆటపాటలతో కళాశాల మొత్తం పండగలా మారింది. విద్యార్థినులు నృత్యాలు, పాటలు, నాటకాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అంశాలపై కొన్ని నాటకాలు, ప్రదర్శించడం విశేషం. క్రీడలలోనూ విద్యార్థినులు తమ శక్తి సామర్థ్యాన్ని చూపించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత మరియు నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి హాజరయ్యా రు. మహిళా విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను చేరుకోవాలని, విద్య ద్వారా సాధికారత సాధించాలని వారు సూచించారు. విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్న అశోక మహిళ ఇంజినీరింగ్ కళాశాలను వారు ప్రశంసించారు. వారు వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు, ఒక్కొక్కరినీ వ్యక్తిగతంగా అభినందించారు. వారి ప్రతిభను మెచ్చుకుని, విద్యార్థినుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఇ సందర్భంగా విద్యార్థినులు భవిష్యత్తులో ముందుకు సాగేందుకు ప్రేరణ కల్పించారు. ముగింపు సందర్భంగా నిర్వహించిన మ్యూజికల్ నైట్ కార్యక్రమం లో విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ప్రఖ్యాత సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ సోదరుడు సాగర్, రితేష్ జి రావు - జైలర్, కెజిఎఫ్, భారతీయుడు 2 మొదలైన సినిమాలకు గాయని, వైష్ణవి కొవ్వూరి - తెలుగు ఇండియన్ ఐడల్ మరియు తమిళ సూపర్ సింగర్ రన్నర్ అప్ ,తమ సంగీతంతో విద్యార్థినులు ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా కళాశాల. ప్రిన్సిపాల్ డా. నవీన్ మాట్లాడుతూ, "ఈక్యూబ్ ఒక వేడుక మాత్రమే కాదు, ఇది మీ భవిష్యత్తు ప్రయాణానికి ఒక ప్రారంభం. గొప్ప కలలు కనండి, వాటి కోసం కృషి చేయండి," అని ప్రేరణనిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డా. శివ కుమార్ మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, బృంద కార్యకలాపాలు పెరుగుతాయి. సీఈఓ హారిస్ కృష్ణ మాట్లాడుతూ, "ప్రతిభకు వేదిక దొరికితే, విద్యార్థినులు అద్భుతాలు సృష్టిస్తారు. మీలోని ఉత్సాహం అమోఘం," అశోకా కళాశాల విద్యార్థినులు ఈ అనుభవాల ద్వారా భవిష్యత్తులో ఇంకా గొప్ప కార్యాలకు సన్నద్ధమవుతున్నారు అని అన్నారు. చైర్మన్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యకు నూతన దృక్పథాన్ని అందించడంలో, విద్యార్థినులలో నైపుణ్యాలను పెంపొందించడంలో ఎప్పుడూ ముందుంటుంది. విద్యా, విజ్ఞానం, మరియు సామాజిక విలువల కలయికగా నిలిచిన ఈ వేడుకలు, ప్రతి విద్యార్థిని మనసులో చిరస్థాయిగా నిలిచే పండుగగా మారాయి అని ప్రశంసించారు.

## వైభవంగా శ్రీవీరభద్రస్వామి కాళికాదేవి రథోత్సవం

**ఆస్పరి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి కాళికాదేవిల రథోత్సవాన్ని అశేష జనసందోహం మధ్య ముందకు లాగారు. శనివారం ఉదయం శ్రీవీరభద్రస్వామి, కాళికాదేవిలకు అర్చకులు రుద్రయ్యస్వామి, లోకేష్ ప్రత్యేక పూలతో అలంకరించి గంగపూజ,ఆకుపూజ, పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి రథోత్సవాన్ని దేవాలయం నుండి ఈశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి యధాస్థానానికి చేరుకుంది. రథోత్సవాన్ని తిలకించేందుకు స్తానికులు, చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ, ఎం.పి.టి.స.నరసప్ప, మాజీ విఆర్వో సీతారామిరెడ్డి, ఆదోని నేషనల్ విద్యాసంస్థల అధినేత గోపాల్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న, గ్రామ పెద్దలు పులికొండ, రంగన్న, రాజన్న, కృష్ణమూర్తి, మునిస్వామి, మల్లేశప్ప, దస్తగిరి,వెంకటేష్, రంగముని పాల్గొన్నారు.



## ఇంటర్‌లో విద్యార్థుల జయకేతనం

**కోడుమూరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఈ ఏడాదిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు జయకేతనం ఎగుర వేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులల్లో ఫలితాలు అందించారు. కళాశాలల్లో మొత్తం 61 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో జిల్లా స్థాయిలో ఎంపీసీ గ్రూపుల్లో డి.షమీరా 982 మార్కులతో రెండవ ర్యాంకును సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. అలాగే బైపీసీ గ్రూపులో బి.లలిత 933 మార్కులు సాధించిందన్నారు. అదే విధంగా ఎంపీసీ గ్రూపుల్లో 17 పరీక్షలు రాయగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే బైపీసీలో 18 మంది పరీక్షలు రాయగా 17 మంది,సిఇసీలో 12 మంది పరీక్షలు రాయగా 8,హెచ్ఇసీలో 14 మంది పరీక్షలు రాయగా 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు.

**కెవిఆర్ జూనియర్ కళాశాలల్లో :** శనివారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలల్లో స్థానిక కెవిఆర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీలో ఎం.రవితేజ 981 మార్కులు సాధించారని కళశాల డైరెక్టర్ గోట్ల శేఖర్ తెలిపారు. అలాగే బైపీసీలో ఎ.ప్రియాంక 978 మార్కులు సాధించిందన్నారు. అదే విధంగా ఎంపీసీలో శృతి 966,కోమిలి 928,బాబా ఫకృద్ధీన్873,బైపీసీలో సి.సునీత 884,ఎ.మౌనీక 830,రమ్యశ్రీ 827,నవీన్ 824,షరీఫాబీ 810,సిఇసీలో జి.అభిమన్యు 744 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా మొదటి సంవత్సరం చదువుతున్న ఇంటర్ విద్యార్థుల్లో ఎంపీసీ గ్రూపులో ఎం.శ్రావణి 436 సాధించిందని, మొత్తం మీద ఈ ఏడాది తమ కళాశాల్లో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 55 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులంతా కళాశాల దగ్గర కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందంతో బాణ సంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం కళశాల ఆవరణంలో కేకును కట్‌చేసి వాటిని ఒకరినొకరు తినిపించుకున్నారు.

**ఎ.పి మోడల్ స్కూల్‌ల్లో తగ్గిన ఇంటర్ ఉత్తీర్ణత శాతం :** స్థానిక ఎపి మోడల్ పాఠశాలల్లో ఈ ఏడాది ఇంటర్ పరీక్షా ఫలితాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. పాఠశాలల్లో మొత్తం 74 మంది పరీక్షలు రాయగా 58 మంది మాత్రమే ఉత్తీర్ణత శాతంతో 78.37 శాతం సాధించారు. అదే విధంగా మొదటి ఇంటర్‌లో 74 మంది పరీక్షలు రాయగా 27 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. కస్తూరిబా పాఠశాలల్లో : ఇంటర్ ఫలితాలల్లో కస్తూరిబా పాఠశాలల్లో 97.22 శాతం ఉత్తీర్ణతను సాధించారు. పాఠశాలల్లో ద్వితీయ సంవత్సరంలో 36 మంది పరీక్షలు రాయగా వీరిలో 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా మొదటి సంవత్సరంలో 32 మంది పరీక్షలు రాయగా వీరిలో 29 మంది ఉత్తీర్ణులయ్యారు.

## శ్రీనంది జూనియర్ విద్యార్థుల విజయకేతనం

**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనంది జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రదమ,ద్వితీయ సంవత్సరంలో పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. శనివారం శ్రీనంది కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ మాట్లాడుతు సీనియర్ విభాగం నందు ఎంపిసి నందు ఎన్.ఎం.డి.అఖిల్ (ఇఎం)990, బైపిసి(ఇఎం)నందు ఏ.దీక్షిత 989, సిఇసి(టిఎం)నందు యస్.దివ్యలక్ష్మి 922 మార్కులు సాధించారని, అలాగే జూనియర్ విభాగంలో జి.రోహిణి, 434, ఆర్ అమృత 464,ఎమ్.నిఖిత 458 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినంధించింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రశిడెంట్ డా.జె.శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ పుల్యాల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజములో గౌరవం పొందండి

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త** మద్యం మత్తు పదార్థలకు దూరంగా ఉంటే సమాజములో గౌరవించబడతారని కోవెలకుంట్ల ఎక్సైజ్,ఇంచార్జి సిఐ సందీప్, ప్రభుత్వం అసుపత్రి డాక్టరు చంద్రశేఖరరెడ్డి యస్ఐ ప్రవీన్ నాయక్‌లో సూచించారు. జిల్లా ఎక్సైజ్ అదికారి రవికుమారు అదేశాల మేరకు కోవెలకుంట్ల ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ సందీప్ శనివారము కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న సుబ్రమణ్యేశ్వరపాలిమర్స్ మరియు పోచాకోల్డుస్టోరేజ్‌లో ఉన్న కూలీలకు మద్యం మత్తు పదార్థాలపై అవగాహణ కల్పించారము సాయంత్రము 5గంటలకు స్థానిక ప్రభుత్వం అసుపత్రి వద్ద మద్యపానం వ్యసనవిముక్తి కేంద్రమును డాక్టరు చంద్రశేఖరరెడ్డితో కలిసి ప్రారంబించారు. ఈసందర్బబముగా వారు మాట్లాడుతూ మద్యం మత్తుకు వ్యసనము కావడము బానిస కావడదము వలన సామాజికకంగా అర్థికంగా అరోగ్యపరంగా కలిగే అనర్థాలను గురించి వివరించారు. వీటికి బానిస కావడముతో సామాజికంగా వెలివేతకు గురి అవుతారని సామాజికంగా గౌరవం,బహిస్కరణకు గురి అవుతారని చెప్పారు. ఈకార్యక్రమంలో యస్ఐ ప్రవీన్‌నాయక్ డాక్టరు నవీన్.నారాయణరెడ్డి సివిల అసిస్టెంట్ సర్జన్ మరియు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మిరెడ్డి కానిస్టేబుల్ రమేష్‌లు పాల్గొన్నారు.



## మహాయోగి పంపాపతి స్వామి రథోత్సవం

**నందవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో శ్రీశ్రీశ్రీ అదిగురువు మహాయోగి పంపాపతి స్వామి రథోత్సవం అంగరంగవైభవంగా జరగనుంది.ముందుగా స్వామివారికి తెల్లవారుజాము నుండి జలాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ, లింగపూజ వంటి కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త రుద్రయ్య స్వామి పేర్కొన్నారు. సాయంత్రం 6 రథోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. రాత్రి 8 గంటల నుండి ఆలయం వద్ద అఖండంగా భజన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈసందర్బంగా ఆలయ పూజారి మాట్లాడుతూ మహాయోగి అదిగురువు పంపాపతి స్వామిని కొలిచిన వారికి ఎల్లవేళల కష్టాల నుండి విముక్తి కలిగిస్తారని ఆలయంలో కోరిన కోర్కెలను తీర్చేదేవుడన్నారు. రథోత్సవానికి వివిధ గ్రామాల నుండి కులాలకతీతంగా అందరు ఈ రథోత్సవంలో పాల్గొంటారు.

## 15న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఈనెల 15న నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను ఉపాధి కూలీలు జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివనాగరాణి, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ బాలయ్య, నరసింహా నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఉపాధి కూలీల పనుల వద్దకు వెళ్లి వారి పరిశీలించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. గత నెల డిసెంబర్ నుండి ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వలేదని మార్చి నాటికి రూ.26 వేల కోట్లు పెండింగ్ బకాయిలున్నాయని అందులో మన రాష్ట్రంలో 2 వేల కోట్ల రూపాయలకు పైగా కూలీలకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. పనులు వద్ద టెంట్లు వేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, సమ్మర్ అలవెన్సు, మెటీలకు పారితోషికం, నెలసరి వేతనం రూ.600కు పెంచి 200 రోజులు పనిదినాలు కల్పించాలని తదితర అంశాలపై 15న జరిగే ధర్నా కార్యక్రమానికి కూలీలందరు వచ్చి ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు.

## జాతీయస్థాయిలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల, 12 ఏప్రిల్, ప్రభాతవార్త:** ఇటీవల జాతీయస్థాయిలో నాసా స్పేస్ సెటిల్‌మింట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో నంద్యాల ఎన్-1 బ్రాంచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపర్చి బహుమతి సాధించినట్లు ఏజీఎం సురేష్, డీన్ చౌదరిలు తెలిపారు. శ్రీ చైతన్య ఎన్-1 బ్రాంచ్ విద్యార్థులు తయారుచేసిన లూనార్ మోడల్ జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ జీవీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో బహుమతి సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ ఏదైనా విజయం తమదేనని మరొకసారి నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందలు తెలిపారు.

## రామకృష్ణాపురంలో పెద్దదేవర ఉత్సవాలు

**క్రిష్ణగిరి,ఏప్రిల్12,ప్రభాతవార్త**

మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామంలో పెద్దదేవర ఉత్సవాలు జరుగునని గ్రామ పెద్దలు ఉత్సవకమీటీ సభ్యులు తెలిపారు.13వ తారీఖు ఆదివారం నుంచి 16 వతారీకు బుధవారం వరకు ఉత్సవాలు జరుగునన్నారు.ఆదివారం రోజు గణపతిపూజ,మొలకల పూజ,సోమవారం రోజు బలిపోతులను గ్రామంలో ఇంటింటికి తిప్పుతూ ఊరేగింపు కార్య క్రమం ఉంటుందన్నారు.మంగళవారం రోజు గ్రామదేవతలకు శాఖాహార పూజలు భక్ష్యనై వేద్యాలతో పూజాది కార్యక్రమం ఉంటుందన్నారు అదే రోజు అర్ధరాత్రి పెద్దమ్మ తల్లికి బలిధానం కార్యక్రమం ఉంటుందన్నారు. సుంకులమ్మ, మారెమ్మ, గంగమ్మ,గ్రామదేవతలకు పూజకార్యక్రమం ఉంటుందన్నారు.అనంతరం భూతుపిల్లి వేషదారిణి అయిన వ్యక్తితో గ్రా మం పొలిమేరలా చుట్టు బలిఅన్నం చల్లుతూ పూజ కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లి అనుగ్రహం పొందాలని ఉత్సవ కమీటీ సభ్యులు, క్రిష్ణగిరి సర్పంచు వరలక్ష్మి తెలిపారు.వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## జాతీయ మూర్చ వ్యాధి దినోత్సవ ఉచిత వైద్యశిబిరం

**నంద్యాల, 12 ఏప్రిల్, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బాలాజీ నర్సింగ్‌హోంలో జాతీయ మూర్చ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ సహకారంతో హైదరాబాద్ హైటెక్ సిటీ యశోధ ఆస్పత్రి నిర్వహణలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంను డాక్టర్ రవికృష్ణ, డా.మధుసూదన్‌రావులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పలు విభాగాలకు చెందిన వైద్యుల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తున్నామన్నారు. వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు, సైన్య విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కుటుంబాలకు నంద్యాల పట్టణ వైద్యులు ఉచిత ఓపిడీ సేవలు అందిస్తున్నారని తెలిపారు. యశోధ ఆస్పత్రి నరాల వైద్య నిపుణులు డా.వెంకటస్వామి మూర్చవ్యాధి వలన కలిగే ప్రమాదాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. 150మంది రోగులను పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.

## ఇంటర్‌లో క్రిష్ణగిరి మండలంలో 87.5శాతం ఉత్తీర్ణత

**క్రిష్ణగిరి,ఏప్రిల్12,ప్రభాతవార్త**

క్రిష్ణగిరి మండలంలో ఇంటర్ ఫలితాల్లో 87.5శాతం ఉత్తీర్ణత సాదించినట్లు ఆయా కళా శాలల ప్రిన్సిపాల్‌లు కంభాలపాడు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,కస్తూరిభా ప్రిన్సిపాల్ చైతన్యస్రవంతి,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల కుమారి శనివారం తెలిపా రు.మండలంలో రెండవ సంవత్సరం ఇంటర్‌లో 184 మంది విద్యార్థులు పరీక్షలు వ్రా యగా 161 మంది ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు.మండల టాపర్లుగా మోడల్‌స్కూల్ నుంచి బై.పి.సి నుంచి 959 మార్కులుతో షేక్ రేనాఅంజుషా,కస్తూరిభా పాఠశాల నుంచి రాజేశ్వరిలు మండల టాపర్లుగా నిలిచారు.రెండవస్థానంలో కంభాలపాడు గురుకు ల పాఠశాల నుంచి బై.పి.సి విద్యార్థి సృతి 958 మార్కులతో నిలిచారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్ పలితాల్లో 78శాతం ఉత్తీర్ణత సాదించారు.258 మంది విదార్థులు పరీక్షలు వ్రాయగా 198 ఉత్తీర్ణత సాదించారు.

## అంబేద్కర్ గురుకుల బాలిక పాఠశాలలో ఇంటర్మీడియెట్‌లో 98.55 శాతం ఉత్తీర్ణత

**పగిడ్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి మార్చినెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలు వెల్లడించారు. ఈ పరీక్షలకు సీనియర్ ఇంటర్మీడియెట్ ఎంపీసీలో 32 మంది విద్యార్థినీలు పరీక్షలకుహాజరుకాగా 31మంది ఉత్తీర్ణులుకావడంతో 96.87 శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. శనివారం అమె మాట్లాడుతూ ఎంపీసి గ్రూపులో కె.అనిత 1000 మార్కులకు గాను 976 మార్కులు సాధించి గురుకుల పాఠశాల టాఫర్‌గా నిలిచారన్నారు. కె.ప్రత్యూష ఎంపిసిలో 1000 మార్కులకు గాను 957 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. బైపీసి గ్రూపులో 37 మంది పరీక్షలకు హజరుకాగా 37 మంది ఉత్తీర్ణులు కావడంతో 100 శాతం ఉత్తీర్ణతసాధించారన్నారు. కె.ఆనందజ్యోతి బైపీసిలో 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి గురుకులం కళాశాల టాఫర్‌గా నిలిచారన్నారు. పి.నవ్యకళ బైపీసిలో 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారనీ ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో 98.55 శాతం విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ తెలిపారు. ఆదేవిధంగా మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ ఎంపిసిలో 31 మంది విద్యార్థినీలకు గాను 29 పరీక్షలకు హాజరుకాగా 27 మంది ఉత్తీర్ణులుకావడంతో 93.10శాతం ఉత్తీర్ణతసాధించారనీ, 470 మార్కులకు గాను ఎస్.మేఘన 452 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. 470 మార్కులకు గాను జి.రంజిత 452 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.బి.అమృత 440 మార్కులకు గాను 429మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో 98.55శాతం ఉత్తీర్ణతస్ధాదించగా, ప్రథమ సంవత్సరంలో 97.05శాతం విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.,

## ఇంటర్ ఫలితాల్లో ఏ పి ఎస్ డబ్ల్యు ఆర్ పడకండ్ల స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, పడకండ్ల స్కూల్ ఆళ్లగడ్డ విద్యార్థినిలు ఇంటర్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో ఎం దిప్తీ 1000 మార్కులకు 954 మార్కులు, వై గుణవతి 950 మార్కులు, జి పావని 941 మార్కులు, సౌమ్య రాణి 918 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. సీనియర్ ఎంపిసిలో 19 మంది పాస్ అయి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో 97.8 ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 46 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరు కాగ 45 మంది పాస్ అయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసిలో డి హాజిరా బాను 474 మార్కులకు 459 మార్కులు, కె హరిత 450 మార్కులు సాధించారు. మొత్తం 23 మంది పాస్ అయి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో టి కృపాకుమారి 440 మార్కులకు 416 మార్కులు, సి పవిత్ర 416 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. జూనియర బైపిసిలో 94.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్‌దోష్ అభినందించారు.

## ఇంటర్ పరీక్షల్లో 94 శాతం ఉత్తీర్ణత

**-మండల టాపర్లుగా మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు**

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాల్లో పాములపాడు మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. ప్రిన్సిపాల్ నాగ రవీంద్రుడు తెలిపిన వివరాల మేరకు సెకండియర్ ఎంపీసి వై సుస్మిత 969 మార్కులు సాధించారు. సెకండియర్ బైపిసి ఎం మంజుల 968 మార్కులు సాధించారు. సెకండియర్ సిఈసి పి.శృతి 883 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసి బి కవిత 456 మార్కులు సాధించారు. ఫస్టియర్ బైపీసి ఎం రమ్య 424 మార్కులు సాధించారు. ఫస్టియర్ సిఈసి ఎస్ షాహిదా 454 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ కళాశాల నందు ఫస్టియర్ 87 శాతం, సెకండియర్ 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ బైపీసి ఎస్ రాజు 775 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసి సి అంజలి 874 మార్కులు, సెకండియర్ సిఈసి ఎల్ రక్షిత 723, సెకండియర్ హెచ్ఈసీ కె ప్రవీణ్ 693 మార్కులు సాధించిగా ఫస్టియర్ బైపీసి కె స్వరూప రాణి 419, ఫస్టియర్ ఎంపీసి ఎం మంజునాథ్ 353, ఫస్టియర్ సిఈసి కె కవిత 346, ఫస్టియర్ హెచ్ఈసి బి లోకేష్ 335 మార్కులు సాధించారు. ఫస్టియర్ 81 శాతం, సెకండియర్ 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సర ఇంటర్ విద్యార్థులు 84శాతం, రెండవ సంవత్సర విద్యార్థులు 86 శాతం సాధించి ప్రభంజనం సృష్టించారు. శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాలలో మొదటి సంవత్సరం 201 మందికి గాను 168 మంది, రెండవ సంవత్సరంలో 85 మందికి గాను 73 మంది ఉత్వీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఎం.షేక్ షావలి తెలిపారు. ఫస్ట్ ఇయర్ షేక్ అన్‌ఫాల్ 439, షేక్‌ఖతీజా 417,బి.హారికా 330, ద్వితీయ సంవత్సరంలో కె.చరణ్ 814,డి.కెహనా 790,ఎం.ముబీనా 746మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

**జూపాడుబంగ్లా ఏప్రిల్ 12ప్రబాతవార్త:**

మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు ఇంటర్ సెంకడియర్ ఫలితాల్లో 96.36 శాతం ఉత్తీర్ణత సాదించి విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్‌లో డి .ఉశేన్ 976 మార్కులు (ఎంపిసీ) శివకుమార్ 959 (ఎంపిసి) హరీష్ 958 మార్కులు (బైపిసి), నాని 908 (బైపిసి) మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో శివకుమార్ నాయక్ 460 (ఎంపిసి), ఎం సంజయ్ 460 (ఎంపిసి), దుర్గా శంకర్ 430 (బైపిసి) మార్కులు సాధించారు. అదే విధంగా అదర్శ పాఠశాలలో బాలికలు ఇంటర్ సెంకడియర్‌లో సత్తాచాట్టారు. సీనియర్ ఇంటర్‌లో పూజిత 955 మార్కులు (బైపిసి), ప్రణతి 947 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో అశ్వని 382 మార్కులు (ఎంపిసి),ప్రణీత్‌కుమార్ 373(బైపిసి) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అలోచనలతో తీర్చిదిద్దుకున్న గురుకుల పాఠశాల విద్యావిధానం ద్వారా పేద పిల్లలకు కార్పోరేట్‌కు ధీటుగా విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ దామోదర్‌రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## పట్టణంలో తీసుకెళుతున్న పైప్ లైన్ పనులు వెంటనే ఆపాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ముచ్చుమర్రి నుండి ఓర వ్వకల్లు మండల కేంద్రంలోని స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం తీసుకెళుతున్న నీటి పైప్‌లైన్ పనులను వెంటనే ఆపాలని టిడిపి,సిపిఎం,సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బ్రంహ్మంగారి మఠం వరకు వచ్చిన పైప్‌లైన్ పనులను ఆపాలని అడ్డుకున్నారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు స్టీల్ ప్లాంట్ కోసం నందికొట్కూరు మున్సిపాల్టి పరిధిలో 8 అడుగులు లోతు,8 అడుగులు వెడెల్పుతో పైప్‌లైన్ గుంతలు తీయడం మూలంగా టౌన్‌లో పాతబస్టాండ్‌తో పాటు రెండు కి.మీ. పొడవులో ఉన్న షాపులు మరియు ఇల్లు నిర్మానాకి ఉపయోగించిన పైపులైన్లు పగిలి పోయే ప్రమాదం ఉందని గృహాలు,షాపులు దెబ్బతింటాయని తీకేజ్ అయితే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. పైపె లైన్‌ను నిలిపివేసి ప్రత్యామ్నాయ (పట్టణబయట)మార్గాల ద్వారా పైపులైన్‌ను తీసుకెళ్ళాలని లేని పక్షంలో పట్టణ ప్రజలతో కలిసి ఆంధోళన ఉదృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు పి.చాంద్‌బాష,రవూఫ్, లాలు,నాయబ్,సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి, సప్లయర్స్ సత్యం,డాక్టర్స్ అసోసియేషన్ డా.రమేష్, గోపాలకృష్ణ,ఉస్మాన్‌బాష,రంగయ్య, తిక్కయ్య, మన్సూర్,రజిత, లడ్డు, సలాం తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాదవ సేవ...ఏడి ఫాతిమా

**వెలుగోడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మానవసేవయే మాధవ సేవ అని ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిబుల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా బి అన్నారు. శనివారం వెలుగోడు పట్టణ క్రాంతి ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వికలాంగుల పాఠశాల 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడి ఫాతిమా మండల విద్యాశాఖాధికారి బ్రహ్మం నాయక్, సర్పంచ్ వేల్పుల జయపాల్, టిడిపి నాయకులు అమీర్ హంజా,జిల్లా పరిషత్ కో-అప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్‌లు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం దివ్యాంగులకు సేవలు అందించాలనే ధృడ సంకల్పంతో కెఎంబి షరీఫ్ వికలాంగుల పాఠశాలను ప్రారంభించారన్నారు. ఎంతో మంది దివ్యాంగులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండడం ఈపాఠశాలకు గర్వకారణం అన్నారు. ప్రభుత్వం నుండి గ్రాంట్స్ వచ్చినా రాకపోయినా హాస్టల్‌లో రన్‌చేస్తు దివ్యాంగులకు పౌష్టికాహారం అందించిన మహానీయుడు నేడు మన మధ్య లేకపోవడం బాధకరం అన్నారు. తండ్రి అడుగుజాడల్లో కుమారుడు జాకీర్ ఉశేన్ కూడ దివ్యాగులకు సేవలు అందిస్తారని అశిస్తున్నామన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ ఉశేన్ మాట్లాడుతూ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తు దివ్యాంగులకు తన శక్తివంచన లేకుండా సేవలు అందించి మంచి విద్యను అందించడానికి కృషిచేస్తామన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దివ్యాంగులైన మా అందరిని అదరించి విద్యాబుద్దులు నేర్పించి పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామన్నారు. వారు అందించిన సేవలతోనే నేడు తామందరం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. తదుపరి ముఖ్య అతిథులను తమ పాఠశాలలో విద్యను అభ్యసించి వివిధ బ్యాంకుల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి.

## పగిడ్యాల ఆదర్శపాఠశాలలో 92శాతం ఉత్తీర్ణత

**పగిడ్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** పగిడ్యాల ఆదర్శపాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి మార్చినెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 38 మంది విద్యారులుహాజరుకాగా 35 మంది ఉత్తీర్ణులు కావడంతో 92శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎంపీసి గ్రూపులో జి.కావేరి 1000 మార్కులకు గాను 927 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిచారు. బైపీసి గ్రూపులో హేమలత 1000 మార్కులకు గాను 920 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారనీ, బైపీసీలో ఆఫ్రిన్ 1000 మార్కులకు గాను 908మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.ఎంపిసిలో కె.మౌనిక 1000 మార్కులకు గాను 911 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్మీడియెట్‌లో 77 మంది విద్యార్థులు పరీక్షలకు హజరు కాగా 56 మంది ఉత్తీర్ణతసాధించడంతో 72 శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియెట్ ఎంపిసిలో జి.నీలావతి 470 మార్కులకు గాను 429 మార్కులు సాధించి కళాశాల టాఫర్‌గా నిలిచారు. బైపిసిలో సమ్రీన్ 440 మార్కులకు గాను 421 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.. హెప్సిబా 440 మార్కులకు గాను 415 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందనీ, అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 470 మార్కులకు గాను 427 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిన జి.నీలావతి, ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను 927 మార్కులు సాధించిన జి.కావేరి ఇద్దరు కూడాను అక్కాచెల్లెల్లు కావడం విశేషం. మొదటి సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 92 శాతంతో ఉత్తీర్ణులైనవారి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులకు , తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కడం సిగ్గుచేటు

**ఆస్పరి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఈ నెల 8న కర్నూలులో జరిగిన డిఆర్సీ మీటింగులో అధికార పక్షం ఎమ్మెల్యేలు ప్రతిపక్ష ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి గొంతు నొక్కడం సిగ్గుచేట అని వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడిసె మహానంది తెలిపారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఇయోజకవర్గంలో ఉన్న ననీటి సమస్యపై డిఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతుండగా ఆఆదోని ఎమ్మెల్యే డాక్టర్.పార్థసారధి ఐదు సంవత్సరాల కాలంలో మీ ప్రభుత్వం ఏం పీఈకిందని అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పేరుతో ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టి పదినెలలు గడిచిన ఏ పథకం కూడా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కూటమిఇ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పార్థసారధి విద్యావేత్త,పారిశ్రామిక వేత్త మేధావి అయిన వ్యక్తి ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడితే వైసిపి కార్యకర్తలు ఊరుకోబోరని ఆయన తెలిపారు. ఎమ్మేల్యేకు చిత్తశుద్ది ఉంటే పెండింగ్ ప్రాజెక్టులు, సంక్షేమపతకాలు, మెడికల్ కళాశాలలు పూర్తి అయ్యేలా చూడాలని ఆయన హితువు పలికారు. ఈ సమావేశంలో నాయకులు బాలరాజు,మల్లేష్,టి.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తర్తూరులో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

**జూపాడుబంగ్లా,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సుబ్బన్న,సూర్యుడు,అశోక్,గని ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన సీనియర్ నాయకులు మండ్లెం రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జనసేన పారీఈ్ట అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌విలువలతో కూడిన సేవా రాజకీయాలలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.100 కోట్లకు సాయం అంధించారని, నందికొట్కూరు నియోజకవ్గంలో తన ఇంటిపేరు కొణిదెల గ్రామం ఉన్నందున గ్రామ అభివృద్ధికి తన సొంత నిధులు రూ.50 లక్షలు ఇచ్చారని,అలాగే పాములపాడు మండలం భానుముక్కల,వేంపెంట గ్రామాలకు లక్షలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో కౌలు రైతులనుతానే స్వయంగా పరామర్శించి కుటుంబానికి 32 కుటుంబాలకు రూ.32 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. విలువలతో కూడిన రాజకీయం డిప్యూటి సి.ఎం.పవన్‌కళ్యాణ్‌కే సాధ్యమని మద్దిలేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు రాము,సతీష్,రమణ, శంకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా ఫేర్వెల్ డే

**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డే ఫంక్షన్ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో థర్డ్ ఇయర్ బి ఫార్మసీ వాళ్లు ఫైనల్ ఇయర్ బి ఫార్మసీ వారికి ఫేర్వెల్ డే కండక్టు చేశారు. ఈసందర్బంగా డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉద్యోగులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా. కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డా. రాజ్ కుమార్, రఘువీర్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# ముఖ్యమంత్రి పర్యటన అధికారులకు కలిసి వస్తుందా?

## - కాంట్రాక్టరుకు కప్పం ఇవ్వాలని హుకుం
## - రెండురోజుల్లోగా రూ.15లక్షలు ఇవ్వాలని డిమాండు?

**నంద్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ప్రతినిధి**
ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పర్యటన అధికారులకు కలిసి వస్తుందా రాదా అని చర్చలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి పర్యటనకు పనిచేస్తున్న కాంట్రాక్టరుకు కప్పం ఇవ్వాలని హుకుం జారీచేసినట్లు సమాచారం. రెండురోజుల్లోగా రూ.15లక్షలు ఇవ్వాలని ఇద్దరు అధికారులు డిమాండు చేసినట్లు తెలుస్తుంది. అయితే సదరు కాంట్రాక్టరు ఈ అంశాన్ని ఎవరికి చెప్పుకోలేక అడిగింది ఇచ్చుకోలేక మదనపడుతున్నారు. కర్నూలుకు చెందిన ఈ కాంట్రాక్టరుకు అధికారులు చుక్కలే చూపిస్తున్నారు. రూ.1.5కోట్లకు రూ.15లక్షలు ఇస్తే తాను పనిచేసేది ఎందుకు అని కాంట్రాక్టరు అంటున్నారు. పెద్దమొత్తంలో డబ్బులు అధికారులకు ఇస్తే నాకు ఏమి రాదని సదరు కాంట్రాక్టరు అధికారులతో చెప్పినట్లు సమాచారం. కాంట్రాక్టరు అంతమొత్తంలో ఇవ్వలేనని తెగేసి చెప్పడంతో పనిచేస్తున్న సిబ్బందిపై అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలుసు _ంది. కొందరు సిబ్బందిని అధికారులు దూషిస్తుండటంతో మీడియా ముందుకు రానున్నట్లు సమాచారం. అధికారుల ప్రవర్తనకు విసిగిన ఉద్యోగులు ఉద్యోగాలను వదిలేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. మున్సిపల్ ఇంజనీరు గుర్రప్పయాదవ్, శానిటరీ సూపర్‌వైజర్ మురళీలు సిబ్బందిని ఇష్టారాజ్యంగా తిడుతున్నారని సిబ్బంది వాపోతున్నారు. వామపక్షనాయకులు, సంఘం నాయకుల దృష్టికి సిబ్బంది తమ పరిస్థితిని తీసుకువెళ్లినట్లు సమాచారం. మున్సిపల్ ఇంజనీరు గుర్రప్పకు కౌన్సిల్ అన్నా, కౌన్సిల్ సభ్యులు అన్నా లెక్కలేని విషయం అందరికీ తెలిసిందే. కార్యాలయంలో కంపోస్టు యార్డులో సిబ్బందిని ఇష్టారాజ్యంగా దూషిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కొందరు సిబ్బందిని తిట్టడంతో ఆయన చాంబర్లో చెప్పలేని, రాయలేని విధంగా అవమానం జరిగినట్లు సమాచారం. మున్సిపల్ అధికారులు పనితీరు మార్చుకోకపోతే ముఖ్యమంత్రికి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

## ఫోరెన్సిక్ విభాగం మెడికో లీగల్ డాక్యుమెంటేషన్ అన్నది చాల ముఖ్యం

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్తః**
ఫోరెన్సిక్ విభాగంలో మెడికో లీగల్ డాకు ్యమెంటేషన్ అన్నది చాల ముఖ్యమని ఇది మిగిలిన డిపార్టుమెంట్ల కంటే అధిక ప్రాధాన్యత కలిగి ఉంటుందని డిఎంఈ డాక్టర్ నరసింహులు అన్నారు. శనివారం ఫోరెన్సిక్ విభాగం అధిపతి ప్రొఫెసర్ డా.సాయి సుధీర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఫోరెన్సిక్ మెడిసిన్ అన్నది ఓపి విభాగంలో చేర్చడానికి ప్రభుత్వానికి నివేదించామని అనుమతి వచ్చిన వెంటనే సేవలు అందిస్తామన్నారు. పోలీస్, వైద్య, న్యాయ విభాగాలకు మధ్య వారధి లాంటిది ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజి విభాగమని డైరెక్టర్ అఫ్‌మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ డా.డిఎస్ఎల్‌వి నరసింహులు అన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా ఎస్పీ శ్రీకాంత్ పాటిల్ మాట్లాడుతూ ఎంతో కఠినమైన మెడికల్ లీగల్ కేసుల్లో ఫోరెన్సిక్ విభాగం సేవలు మరువలేనివని ఆ విభాగం అందించే రిపోర్టుల ద్వారానే నేర పరిశోధనలో వాస్తవ విషయాలు వెలుగుచుస్తాయన్నారు.



మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఫోరెన్సిక్ విభాగం ఎంతో అభివృద్ధి చెందిందని సాంకేతిక సదుపాయాలు కూడ ఫోరెన్సిక్ విభాగానికి ఎంతో తోడ్పాడు అందిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ ప్రకాష్, రిటైర్డు ఫోరెన్సిక్ ప్రొఫెసర్ వీర నాగిరెడ్డి, ప్రొఫెసర్ అండ్ అర్గనైజింగ్ సెక్రెటరీ డా.బ్రహ్మాజీ, డా.సుబ్బారావు, డా.కెసి రంగయ్య,రాష్ట్రవ్యాప్తంగా వివిధ మెడికల్ కళాశాలల్లోని ఫోరెన్సిక్ విభాగం ప్రొఫెసర్లు అసోసియేట్ అసిస్టెంట్‌లు, యూజిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండగ భోగేశ్వర స్వామి రథోత్సవం



**చిప్పగిరి , ఏప్రిల్, 12, ప్రభాతవార్త :**
చారిత్రాత్మక ప్రాంతమైన చిప్పగిరి లోనే భోగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల్లో పండగగా శనివారం నిర్వహించారు. పండితులు రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే విరుపాక్షి రథానికి పూజలు చేసి రథోత్సవం ప్రారంభించారు. పార్వతీ పరమేశ్వరులను రథంపై ఉంచి భోగేశ్వర స్వామి దేవాలయం నుండి ఊరు వాకిలి వరకు రథాన్ని ఊరేగించారు. అడుగడుగునా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రాతన్ని లాగేందుకు యువకులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శ్రీరాములు, వెంకటేషే, ఆయన కుమారుడు చంద్రశేఖర్, ధర్మకర్తలు చెరువు తిమ్మప్ప, కొండా రామాంజని, బర్మే మల్లికార్జున, ఉప సర్పంచ్ పెద్దపెద్దయ్య, భోగేష్ స్వామి, నందీశ్వర్ స్వామి, జనార్దన్ స్వామి, హనుమంతు, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా శ్రీ పోతలింగేశ్వర స్వామి రథోత్సవం



**హోళగుంద ఏప్రిల్, 12, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గజ్జెహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ పోతలింగేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారి రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో అశేష జనుల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య భక్తుల డప్పు చప్పుళ్లు, మహిళల కళాశాలతో లయబద్ధంగా సంప్రదాయాంగా రథోత్సవ ర్యాలీని పురవీధుల్లో నిర్వహించారు. అడుగడుగునా భక్తులు మంగళహారతులతో స్వామికి నీరాజనాలు పలికారు. భక్తులు వేషధారణలు ధరించి సంబరాలు జరుపుకున్నారు. పిల్లలు రథోత్సవం ముందు కోలన్న వేస్తారు. భక్తుల సందడితో పరిసర ప్రాంతాలతో భక్తివం వెల్లివిరియగా ఆధ్యాత్మికతతో అలరారాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందబస్తును నిర్వహించారు

## హనుమాన్ విజయ శోభాయాత్రను ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్తః**



దేశాన్ని పాలించే పార్లమెంటు సైతం జై శ్రీరాం అనే నినాదంతోనే ప్రారంభం అవుతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నగరంలోని జమ్మిచెట్టు సమీపంలో వున్న లలితాపీఠం నుంచి ప్రారంభమైన వీర హనుమాన్ విజయ శోభాయాత్రను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ హనుమాన్ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూవులు ఏ శుభకార్యక్రమం తలపెట్టినా జై శ్రీరాం, జై హనుమాన్ అని ప్రారంభిస్తారన్నారు. ఇక కర్నూలు నగరం మతసామరస్యానికి ప్రతీక అన్న ఎంపీ ఇక్కడ అన్ని పండుగలు అందరు కలిసిమెలిసి చేసుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదమని తెలిసినా తప్పని కడుపు తిప్పలు



**కొత్తపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఆత్మకూరు వెళ్లదారిలో నూతంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్థంభాల ఏర్పాటులో ప్రమాదం అంచున కూలీలు పనులు చేస్తున్నారు. స్థంభాల పైకి ఎక్కి ప్రమాదమని తెలిసినా పట్టెడు కడుపు నింపుకునేందుకు తిప్పలు పడుతున్నారు. అటువైపు వెళ్లె వారు వీరు పైకి ఎక్కి చేస్తున్న పనినిచూసి చలించిపోయారు.

## వలస వెళ్లిన బాలిక మృతి..

**- కాత్రి గ్రామంలో విషాధ ఛాయలు**

**కౌతాళం, ఏప్రిల్12, ప్రభాతవార్త;**
మండలంలోని కాత్రికి గ్రామానికి చెందిన మహాదేవ, లక్ష్మి దంపతులు తమ కుమార్తె సుస్మితతో కలిసి గుంటూరు జిల్లా సంత్తెనపల్లిలోని గుడిపూడి గ్రామానికి బతుకుదెరువు కోసం వలస వెళ్లారు. అక్కడ మిరపకాయలు తెంచే పనులు చేసుకుంటూ ఉండగా బావిలో నీటిని తాగడానికి వెళ్లిన సుస్మిత అనే బాలిక బావిలో పడిపోయింది మృతిచెందింది. ఎంతసేపటికీ రాకపోవడంతో తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని చూడగా అప్పటికే సుస్మిత మృతిచెందింది. తల్లిదండ్రులు మహాదేవ, లక్ష్మి గుండెలు పగిలేలా విలపించారు. సుస్మిత మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

# కంబగిరిస్వామి తిరుణాలలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**- వందన డ్యాన్స్ అకాడమి నృత్య కళాకారిణికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతుల ప్రశంసాలు**
**- రూ.20వేలు నగదు బహుమతి అందజేత**

**అవుకు, ఏప్రిల్12, ప్రభాతవార్త:**
అవుకు మండలం ఎర్రమల్ల కొండల్లో వెలసిన జక్కులేరువాగు ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మి కంబగిరిస్వామి తిరు కల్యాణ మహోత్సవాల వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి నాల్గవ రోజు రాయబార ఉత్సవాలు తిలకించేందుకు విచ్చేసిన భక్తుల కోసం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తాడిపత్రికి చెందిన వందన గ్రూప్ డ్యాన్స్ అకాడమీ నృత్య



కళాకారిణిలు చేసిన నృత్య ప్రదర్శన ప్రతిఒక్కరిని అలరించాయి. స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి సైతం గంటసేపు వారి నృత్య ప్రదర్శన చూసి వారి ప్రతిభను ప్రశంసించారు. చిన్నారుల నృత్య కళాప్రదర్శన తనను ఎంతో ఆకట్టుకుందని ఆద్యంతం మైమరిపించిపోయి చూశానని ఇలాంటి ప్రతిభా పాటవాలు ఉన్నవారికి ఉడుత భక్తిగా తాను రూ.20వేలు నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో బనగానపల్లెలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వారికి తప్పక అవకాశం ఇచ్చి ఆహ్వానిస్తామని హామీ ఇచ్చారు.

## ఇంటరు పలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ కాలేజిల విద్యార్థులు

**నంద్యాల జిల్లాలో 60శాతమే అయినా**
**కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ గోస్పాడు, కొలిమిగుండ్ల ప్రభుత్వం కాలేజిలు సత్తాచాటాయి**
**నంద్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్తప్రతినిధి**
ఇంటరు మీడియట్ పలితాల్లో నంద్యాల రాష్ట్రం వ్యాప్తంగా చూసుకుంటే 22శాతమునకు పడి పోగా జిల్లాలోగోస్పాడుఓ విద్యారి ్ధ 1000కి 976, కొలిమిగుండ్లలో 1000కి 960 మార్కు రాగా కోవెలకుంట్ల, గురుకుల బాలికల పాఠశాల, ప్రభుత్వం జూనియర్ మొదటి, రెండవ సంవత్సరం పలితాల్లో కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లో ప్రభుత్వం కాలేజిలదే హవా కొనసాగింది.ముఖ ్యంగా కోవెలకుంట్ల పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులకాలేజిలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలు 98శాతము ఉత్తీకర్ణత సాదించగా అలాగే ప్రభుత్వం జూనియర్ కాలేజిలోకూడా విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో బాగంగా జూనియర్‌కాలేజిలో మొదటి సంవత్సరము యంపిసిలో కె.లక్ష్మినరహరి 470కి 451 మార్కులు సాదించారు. అలాగే సుప్రియ 470కి 398మార్కులు సాదించారు. అలాగే జూనియర్ బైపిసిలో యంఅకియా 470కి 390మార్కులు యంపిహెచ్‌డబ్ల్యు(యఫ్) నందినీ 500కు 488మార్కులు అర్బులో బిమురళీ 500లకు 457మార్కులు సాదించారు,. అలాగే రెండవ సంవత్సరము యంపిసిలో మదుకావేరి 1000కి 952మార్కులు బైపిసిలో అరిఫ్‌బేగం 1000కి 955మార్కులు రెండవ సంవత్సరము యంపిహెచ్‌డబ్ల్యులోసంగీత 1000కి 970 మార్కులు అర్బులో యం.నాగఅజేయ్ 1000కి 937 మార్కులు సాదించారిన కాలేజి ప్రిన్సుపాల రమాదేవి చెప్పారు. కాలేజిలో మొదటి సంవత్సరము 244మందికి గాను 126మంది విజయం సాదించారని అలాగే రెండవ సంవత్సరములో 128మంది గాను 112 మంది విజయం సాదించారని చెప్పారు. రెండవ సంవత్సరము కాలేజిలో 87.5శాతము విజయం సాదించారని చెప్పారు. అలాగే సాంఘికసంక్షేమ గురుకుల బాలిక కాలేజిలో రెండవ సంవత్సరములో 346మంది పరీక్షకు హాజరు కాగా 345మంది ఉత్తీర్ణత సాదించారని మొదటి సంవత్సరములో 55 మంది గాను 52మంది విజయ సాదించారని చెప్పారు. మొదటి సంవత్సరము 91శాతము, రెండవసంవత్సరము 98శాతము ఉత్తీర్ణ సాదించారని కాలేజి ప్రిన్సుపాల్ చెప్పారు. అలాగే ఆళ్లగడ్డలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో రెండవ సంవత్సరము యంపిసిలో 19మందిగాను 19మంది ఉత్తీర్ణ సాదించారని అలాగే బైపిసిసిలో 27మంది గాను 26మంది మొత్తం 100శాతము ఉత్తీర్ణత సాదించారని చెప్పారు. అలాగే మొదటి సంవత్సరము యంపిసిలో23మందిక గాను 23మంది పాస్ కాగా 100శాతము సాదించారని బైపిసిలో 32మందికి గాను 29మంది పాస్ అయి 91శాతము విజయం సాదించారు మొత్తంగా మొదటి సంవత్సరము 94.5శాతము రెండవ సంవత్సరములో 98శాతము విజయం సాదించారని కాలేజి ప్రిన్సుపాల్ చెప్పారు.

## శ్రీశ్రీశ్రీ సుంకులాపరమేశ్వరీ దేవి 26వ జన్మదిన వార్షికోత్సవం



**కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్తః**
కల్లూరు 34వ వార్డులోని బృందావన్ నగర్‌లో శ్రీశ్రీశ్రీ సుంకులాపరమేశ్వరీ దేవి 26వ జన్మదినోత ్సవంలో వైఎస్సార్‌సిపీ నందా ్యల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 34వ వార్డు కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు, 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ప్రభాకర్‌నాయుడు, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మద్యం వల్ల కలిగే అనారోగ్యం ఆర్థిక నష్టాల పై అవగాహన



**బనగానపల్లె, ఏప్రిల్12, ప్రభాతవార్త:**
మద్యం సేవించడం వల్ల కార్మికులకు కలిగే అనారోగ్యం, ఆర్థిక నష్టాల పై ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి, ఎస్ఐ కమలాకర్ శనివారం అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఎక్సైజ్ జిల్లా అధికారి రవికుమార్ సూచనల మేరకు గ్రామాల్లో నాటుసారా సేవించడం వల్ల జరిగే అనర్థాలను గురించి మండల పరిధిలోని యనకండ్ల సమీపంలో గల సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికులకు సీఐ వర్ధనాదేవి, ఎస్ఐ కమలాకర్ వివరించడం జరిగింది. అలాగే నాటుసారా అమ్మినా, రవాణ చేసినా సంబంధిత సమాచారాన్ని తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి ఇంటి యజమాని అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం వీధిన పడుతుందని యువత మద్యానికి బానిసైతే సమాజాభివృద్ధి కుంటుపడుతుందన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. మద్యానికి బానిసైన వారి కోసం వైద్యశాలలో ప్రత్యేక డీఅడిషన్ సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు. కార్మికులు మద్యం సేవించడానికి దూరంగా ఉండి కుటుంబాలను పోషించుకునే విధంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో లారీ కార్మికులు, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు, గ్రామ ప్రజలు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

**వెల్దుర్తి_,ఏప్రిల్12,ప్రభాతవార్త :**



కడుపునొప్పి తాళలేక పేడరంగు త్రాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన శనివారం మండలంలోని యల్.నగరంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు డోన్ మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వడ్డె శ్రీలేఖను యల్.నగరం గ్రామానికి చెందిన యల్లేష్‌కు ఇచ్చి పెద్దలు వివాహం చేశారు.వీరికి ఒక కుమార్తె,6నెలల కుమారుడు ఉన్నాడు.అయితే ఈమెకు గత కొంత కాలంగా కడుపునొప్పి ఉండేదని పలుచోట్ల చూపించిన నయం కాలేదని కుటుంబసభ్యులు తెలిపారు.దీంత ఈమె ఇంట్లో ఎవరు లేని సమయంలో కడుపునొప్పి తాళలేక పేడరంగును నీటిలో కలుపుకొని త్రాగి ఆపసా ్మరకస్థితిలో చేరింది.ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆటోలో వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు.అక్కడ వైద్యులు పరిక్షించి అప్పటికే శ్రీలేఖ(22) మరణించినట్లు తెలిపారు.ఈ సంఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**
ఇంటర్మీడియట్ విద్యామండలి శనివారం ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెల్లడించిన నేపథ్యంలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయభేరి మోగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు తెలిపారు. సీనియర్ ఎంపీసిలో ఎస్ఎండి.అకిల్ 990 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్‌తో పాటు జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించాడన్నారు. అదేవిధంగా బైపీసీలో దీక్షిత 989 మార్కులు, సిఈసిలో దివ్యలక్ష్మి 922 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ విభాగంలో బైపిసిలో రోహిణి 434 మార్కులు, ఎంపిసిలో



అమృత 464 మార్కులు, సిఈసిలో నికిత 458 మార్కులు సాధించారన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నందికొట్కూరుకు మంచిపేరు తెచ్చారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ పుల్యాల రామచంద్రారెడ్డిలు అభినందించారన్నారు.

## రాష్ట్రస్థాయిలో కేజీబివికి మొదటి మూడు ర్యాంకులు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కర్నూలు జిల్లా పంచలింగాల కేజీబివికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మొదటి మూడు ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్వప్నకుమారి తెలిపారు. మొదటి ర్యాంకు టి మానస 992/1000, రెండవ ర్యాంకు యు మానస 991/1000, మూడవ ర్యాంకు టి సుజాత 981/1000 సాధించారు.

## మసాలఖాజాకు సరి అయిన పదవి దక్కేనా..?

**- 23 ఏళ్ళుగా పార్టీ కోసం కృషి**



**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ అనగానే కార్యకర్తల పార్టీ అని కార్యకర్తనే పార్టీ రథసారధి అని సాక్షాత్తు టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నోసార్లు బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే టిడిపి కార్యకర్త అనగానే ప్రత్యేక గుర్తింపు ఇస్తుంది. ఏస్థాయిలో వ్యక్తినైన గుర్తించి వారికి న్యాయం చేసిన సంధర్భాలు ఉన్నాయి. అలాంటి కోవకు చెందిన వ్యక్తి మొదటి నుండి టిడిపి కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు ఉన్న మసాలఖాజ. టిడిపి అధికారం చేపట్టి పదవుల పందేరం పరిచింది. విడతల వారిగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తు ముందుకు పోతుంది. సామాజికంగా, రిజర్వేషన్లు, కులాల ప్రాతిపదికన కూడా బ్యాలెన్స్ చేస్తు పని చేసే కార్యకర్తలకు పదవులు వరిస్తున్నాయి. అదే కోవలేనే వక్ఫ్ బోర్డుకు సంభంధిత పదవులలో ఏదైనా ఒకటి మసాలఖాజాకు దక్కేనా అని చర్చించుకుంటున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో అధిక సంఖ్యలో మైనార్టీలు ఉన్నారు. టిడిపిలో ఏన్నో సంవత్సరాలుగా పార్టీని అంటిపెట్టుకొని పార్టీ అభివద్ధికి మసాలఖాజ కృషి చేస్తున్నా సంగతి అందరికి తెలిసిందే. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని ఖాజా పార్టీ పట్ల తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎం.పి. గెలుపు కొరకు విశేషంగా కృషి చేశారు.22 ఏళ్ళుగా పార్టీని నమ్ముకున్న మసాలఖాజాకు సరి అయిన నామినేటెడ్ పదవి లభిస్తుందని కార్యకర్తల్లో చిగురిస్తున్నది. ఆశ.

## వైభవంగా సీతారాముల కల్యాణం

**బేతంచెర్ల, ఏప్రిల్12, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో వెలసిన సీతారాములకు లోక కల్యాణార్థం శనివారం కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా శ్రీరామనవమి తరువాత నిర్వహించే ఈ కల్యాణానికి సిమెంట్‌నగర్ వాసులతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంకాలం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామివారి రథోత్సవం నిర్వహించడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో భక్తులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## రమణీయం శ్రీ శివయోగి సిద్దరామేశ్వరుడి రథోత్సవం



**ఆస్పరి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ శివయోగి సిద్దరామేశ్వరస్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తఇటీన మంజునాథ్ తెలిపారు. అర్చకులు సిద్దలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామమివారికి ఉదయం ప్రత్యేక పూలతో అలంకరించి ఆకుపూజ,గంగపూజ,కుంకుమార్చన,పంచామృతభిషేకం, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీసుంకులమ్మ అవ్వ ఆలయంలో స్వామివారి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిఇ అక్కడి నుండి మేళాతాళాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగ తీసుకొచ్చి ఆలయంలో పూజలు నిర్వహించి స్వామివారికి సమర్పించారు. అనంతరం శ్రీశివయోగి సిద్దరామేశ్వరస్వామి,పార్వతీఈపరమేశ్వరులను పల్లకిలో కూర్చోబెట్టి గ్రామ పురవీధుల్లో పల్లకిసేవ నిర్వహించారు. సాయంత్రం 7.06 గంటలకు పార్వతిపరమేశ్వరులను శివయోగి సిద్దరామేశ్వరస్వాములను రథోత్సవంలో కూర్చోబెట్టి రథాన్ని జనసందోహం మద్య లాగారు. స్వామివారిని ధర్శించుకునేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య

**ఆధ్వర్యంలో ఆస్పరి సి.ఐ.**
మస్తాన్‌వలి పోలీసు భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, మాజీఈ సర్పంచ్ వరదరాజులు,కొంకమధు,నెట్టెప్ప, వెంకటేష్,తిమ్మప్పచౌదరి, లక్ష్మన్న,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**రథోత్సవ వేడుకలలో వైకుంఠ జ్యోతి**
శ్రీ శివయోగి సిద్దరామేశ్వరస్వామి రథోత్సవం పురష్కారించుకొని ఆలూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్ సతీమణి పారిశ్రామికవేత్త వైకుంఠం జ్యోతి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.